సత్యం, సమర్థత, విశ్వసనీయత
WWW.SAKSHYAM.COM
Telangana
# సాక్ష్యం
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ | గురువారం 02 అక్టోబర్ 2025
సంపుటి: 16 | సంచిక: 276
పేజీలు: 08 | వెల: రూ.2:00
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.




## 3న అలయ్ బలయ్
### ప్రముఖులకు దత్తాత్రేయ ఆహ్వానం

హైదరాబాద్,అక్టోబర్1(సాక్ష్యం): దసరా సందర్భంగా ఏటా నిర్వహించే అలయ్ బలయ్ కార్యక్రమాన్ని 3న నిర్వహిస్తున్నామని అలయ్ బలయ్ ఫౌండేషన్ చైర్మన్బండారు విజయలక్ష్మి తెలిపారు.

2 లో

## మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత
### ఆస్పత్రిలో చేరిక..నిలకడగా ఆరోగ్యం

బెంగళూరు,అక్టోబర్1(సాక్ష్యం): కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే (83) స్వల్ప అస్వస్థతతో బెంగళూరులోని ఎంఎస్ రామయ్య ఆసుపత్రిలో బుధవారం చేరారు. ఆయన

2 లో

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త
### 3శాతం డీఏ పెంపునకు కేబినేట్ ఆమోదం

న్యూఢిల్లీ,అక్టోబర్1(సాక్ష్యం): ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు

2 లో

## గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు
### 30మంది పాలస్తీనియన్ల దుర్మరణం

గాజా,అక్టోబర్1(సాక్ష్యం): గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు ఇప్పటికే వేలాది మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. తాజాగా ఇజ్రాయిల్

2 లో



# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఆర్ఎస్ఎస్ నిర్మాణాత్మక శక్తి

- నేషన్ ఫస్ట్ ఆర్ఎస్ఎస్ నినాదం
- దేశ సేవలో ఎప్పుడూ ముందే
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని వెల్లడి



న్యూఢిల్లీ,అక్టోబర్1(సాక్ష్యం): భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్ఎస్ఎస్

మిగతా 2 లో..

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

- సాంకేతికతను ఉపయోగించుకుని వెళతాం
- తెలంగాణలో శాంతి భద్రతలకు పెద్దపీట
- ఖాళీల భర్తీని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళతా
- నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి
- సీఎస్‌తో డీజీపీ మర్యాదపూర్వక భేటీ



హైదరాబాద్,అక్టోబర్1(సాక్ష్యం): రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించు కుంటాం అన్నారు. రాష్ట్రంలో

మిగతా 3 లో..

# జాబితా సిద్ధం చేయండి
### జూబ్లీహిల్స్ ఎన్నికపై సీఎం రేవంత్ కసరత్తు
## సీఎంతో మంత్రులు, పీసీసీ చీఫ్ భేటీ
## ఆశావహుల జాబితాకు సీఎం ఆదేశం

హైదరాబాద్,అక్టోబర్1(సాక్ష్యం): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ

మిగతా 3 లో..





# తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలు

- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం
- 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం
- ఎపిలో నాలుగు, తెలంగాణకు నాలుగు మంజూరు
- కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపిన కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ,అక్టోబర్1(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో..

మిగతా 3 లో..

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- బీజేపీ అధ్యక్షుడు రామచందర్‌రావు

కరీంనగర్,అక్టోబర్1(సాక్ష్యం): కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి

మిగతా 2 లో..




## నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్
### ఒకరోజు ముందే మద్యం దుకాణాల ముందు క్యూ

హైదరాబాద్, అక్టోబర్1(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని నగరాలు, పట్టణాలు, పల్లెల్లో దసరా పండుగ శోభ సంతరించుకుంది. పండగ నిర్వహించుకునేందుకు నగరాలు, పట్టణాల నుంచి ప్రజలు సొంత ఊర్లకు చేరుకుంటున్నారు. అయితే ఈ ఏడాది దసరా పండుగగాంధీ జయంతి రోజే వచ్చింది. గాంధీ జయంతి రోజున

మిగతా 2 లో..

# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం



- పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయి
- ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేసీఆర్ పాలనపై నోరుపారేసుకునే వారికి చెంపపెట్టు
- జాతీయ నేరగణాంక నివేదికే ఇందుకు నిదర్శనం
- ఎక్స్‌వేదికగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు వెల్లడి

హైదారబాద్,అక్టోబర్1(సాక్ష్యం): తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన తెలియజేశారు.

మిగతా 2 లో..

# సంపాదకీయం

## పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరపున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా చెప్పుకోవాలి.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

మొదటిపేజీ తరువాయి..

రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని, బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు. ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.



# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు.. ఆర్ఎస్ఎస్ నిర్మాణాత్మక శక్తి

మొదటిపేజీ తరువాయి..

శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే. అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చొరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం




మొదటిపేజీ తరువాయి..

కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండేళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి జాతీయ నేర గణాంక విభాగం నివేదిక చెంపపెట్టు సమాధానమని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14వ స్థానానికి పరిమితమైందన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు ఉస్థాయిలో 95.84 శాతం తగ్గాయని చెప్పారు. రైతును రాజును చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితమని చెప్పారు. కేసీఆర్‌కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్‌కు ఉన్నది కేవలం ఓటు బంధం మాత్రమేనని విమర్శించారు. '2014లో 1347 రైతు ఆత్మహత్యలు నమోదు కాగా, 2023 నాటికి 56కి తగ్గుదల. 2014లో రైతు ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్న తెలంగాణ నేడు 14 వ స్థానికి పరిమితం. 2023లో దేశవ్యాప్తంగా 10,786 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోగా అందులో తెలంగాణ వాటా కేవలం 0.51 శాతం. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నదాతల ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో 95.84 శాతం తగ్గుదల. ఇవి మాటలు కాదు, కేసీఆర్ తిరగరాసిన రికార్డులు, కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్న వాస్తవాలు అన్నారు. రైతును రాజు చేయాలన్న కేసీఆర్ సంకల్పానికి, వారు చేసిన నిర్విరామ కృషికి వచ్చిన ఫలితం అన్నారు. స్వరాష్ట్రంలో ఒక్కో పథకంతో వ్యవసాయరంగానికి జీవం పోశారు. సాగును బాగు చేశారు. రుణమాఫీతో రైతన్నకు ధీమా దొరికింది. రైతు బంధు బంధువు అయ్యింది. రైతు బీమా కొండంత భరోసా ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెలుగులు నింపింది. పంట కొనుగోళ్లతో ప్రోత్సాహం అందింది. కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీటి గోస తీరింది. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ జరిగింది. భూగర్భ జలాలు ఉబికి బీడు భూములను పంట పొలాలుగా మార్చింది. ఉమ్మడి పాలనలో నిత్య దుర్భిక్షం, సాగు విధ్వంసం, వలసల దురవస్థ, ఆత్మహత్యల దౌర్భాగ్యం..తెలంగాణ. స్వరాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులతో సుజలమై, ధాన్యపురాశులతో సుఫలమై, సాగుభూమి సస్యశ్యామ లమై.. కేసీఆర్ పాలనలో విరాజిల్లింది తెలంగాణ. తెలంగాణను అన్నంగిన్నెగా దేశానికే ఆదర్శంగా నిలిపింది కేసీఆర్. ఆత్మహత్యల తెలంగాణను, అన్నపూర్ణగా మార్చింది కేసీఆర్. కేసీఆర్ పాలన గురించి నోరు పారేసుకునే వారికి ఇది చెంపపెట్టు సమాధానం. కేసీఆర్ కు రైతుకు ఉన్నది పేగు బంధం, ఆత్మ బంధం అయితే.. కాంగ్రెస్ కు ఉన్నది కేవలం ఓటు బంధం.' అని ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

# కాలేజీల బంద్‌కు యాజమాన్యాల పిలుపు

### ఫీజు రియంబర్స్‌మెంట్ వ్యవహారంపై కుదరని సంధి

హైదరాబాద్,అక్టోబర్1(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బంద్ దిశగా ప్రైవేట్ కాలేజీల యాజమాన్యాలు అడుగులు వేస్తున్నాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయని నేపథ్యంలో 2025 దసరా పండగ తర్వాత అక్టోబర్ 6 నుంచి విద్యా సంస్థలు తెరవొద్దని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే విద్యా సంస్థలు బంద్‌పై కాలేజీ యాజమాన్యాలు అధికారిక ప్రకటన విడుదల చేయాల్సి ఉంది. ఇటీవల రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ.. సెప్టెంబర్ 15 నుంచి నిరవధిక బంద్‌కు కాలేజీల యాజమాన్యాలు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. బంద్ విద్యార్థుల చదువుపై ప్రభావం చూపుతుందని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన చర్చలలో కాలేజీల యాజమాన్యాలు వెనక్కి తగ్గాయి. ప్రభుత్వంతో చర్చల అనంతరం దసరా వరకు పెండింగ్‌లో ఉన్నమొత్తం బకాయిల్లో రూ.600 కోట్లను విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం చెప్పారు. అయితే డిప్యూటీ సీఎం ప్రకటన చేసి రెండు వారాలు గడుస్తున్నా.. ప్రభుత్వం ఇంకా బిల్లులను విడుదల చేయలేదు. పెండింగ్ బకాయిలు ప్రస్తుతం ఇచ్చే పరిస్థితి లేదని ప్రభుత్వం కాలేజీల యాజమాన్యాలకు స్పష్టం చేసినట్టు సమాచారం. దాంతో భవిష్యత్ కార్యాచరణకు ప్రైవేట్ ఇంజనీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు సిద్ధం అవుతున్నాయి. ఇందులో భాగంగా ఫెడరేషన్ అఫ్ అసోసియేషన్స్ అఫ్ తెలంగాణ హైయ్యర్ ఎడ్యుకేషన్స్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు అత్యవసర మీటింగ్ జరిగింది. కాలేజీలు బంద్ చేయాలనే మెజారిటీ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారంట. దసరా తర్వాత విద్యా సంస్థలు తెరవొద్దనే ఆలోచనలో యాజమాన్యాలు ఉన్నాయని తెలుస్తోంది. యాజమాన్య సంఘాలు తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటించనున్న తెలుస్తోంది.

## 3న అలయ్ బలయ్

మొదటిపేజీ తరువాయి..

దత్తాత్రేయ తనయ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమానికి సిఎం రేవంత్ రెడ్డి చీఫ్ గెస్ట్‌గా హాజరవుతారని ఆమె వెల్లడించారు. ఏటా అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. రాష్ట్ర ఉద్యమకారులకు, ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రపతి సహా పలువురు ప్రముఖులకు దత్తాత్రేయ స్వయంగా ఆహ్వానాలు అందించారు. గవర్నర్‌గా పదవీకాలం ముగియడంతో ఆయన స్వయంగా కార్యక్రమం చేపట్టారు.

## మల్లికార్జున ఖర్గేకు అస్వస్థత

మొదటిపేజీ తరువాయి..

గుండెకు పేస్‌మేకర్ అమర్చాలని వైద్యులు సూచించారని ఖర్గే కుమారుడు ప్రియాంక్ ఖర్గే వెల్లడించారు. తన తండ్రి ఆరోగ్యం నిలకడగా ఉందని సామాజిక మాధ్యమం 'ఎక్స్' లో తెలిపారు. 'ఖర్గేకు జ్వరం, కాలు నొప్పి కారణంగా మంగళవారం నాడు ఆసుపత్రిలో చేర్చాం. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. ఆందోళన పడాల్సిన పని లేదు. వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు' అని కాంగ్రెస్ నేత ఒకరు తెలిపారు. ఖర్గే ఇటీవల పాట్నాలో జరిగిన సీడబ్ల్యూసీలో పాల్గొన్నారు. మంగళవారం బెంగళూరులో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడంతోపాటు, ఉత్తర కర్ణాటకలో భారీ వరదలు, పంట నష్టం బాధితులను ఆదుకోవాలని కర్ణాటక ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర సాయానికి లేఖ రాస్తానని కూడా చెప్పారు. ఈ క్రమంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న ఖర్గేను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పరామర్శించారు. గురువారం నాడు ఆయన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంది.

## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

మొదటిపేజీ తరువాయి..

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ది పొందనున్నారు. ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

## గాజాపై కొనసాగిన ఇజ్రాయిల్ దాడులు

మొదటిపేజీ తరువాయి..

చేసిన దాడుల్లో 30 మందికిపైగా పాలస్తీనియన్లు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే? బుధవారం ఉదయం గాజా నగరానికి తూర్పున ఉన్న జీ టౌన్‌లో అల్ ఫలు?? స్కూల్‌పై క్షిపణి దాడికి పాల్పడింది. ఈ స్కూల్లోనే వందలాది మంది నిరాశ్రయులు ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్షిపణి దాడిలో 34 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. అలాగే గాజా నగరానికి తూర్పున ఉన్న దరాజ్ పరిసరాల్లోని ఒక ఇంటిపై ఇజ్రాయిల్ సైన్యం బాంబు దాడికి పాల్పడంతో ఏడుగురు మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయని మీడియా వర్గాలు పేర్కొన్నాయి. కాగా, అక్టోబర్ 7 2023న ప్రారంభమైన ఇజ్రాయిల్ దాడుల వల్ల ఇప్పటివరకూ ఎన్నో భవనాలు, పాఠశాలలు బాంబుల దాడికి కూలిపోయాయి.

## నేడు మద్యం, మాంసం దుకాణాల బంద్

మొదటిపేజీ తరువాయి..

మద్యం, మాంసం దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వం మూసివేస్తుంది. దీంతో పండగ వేళ మద్యం ప్రియులకు షాక్ తగిలినట్లు అయ్యింది. అయితే ఈ సమస్యకు ముందే మేల్కొన్న జనం బుధవారమే మద్యం షాపుల ముందు బారులు తీరారు. 2న హైదరాబాద్ నగరవ్యాప్తంగా మద్యం, మాంసం దుకాణాలు బంద్ కావడంతో.. సిటీలోని వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. నగరంలో ఎక్కడ చూసినా మాంసం, మద్యం దుకాణాలు జనాలతో కిక్కిరిసి పోయాయి. గాంధీ జయంతి ఎఫెక్ట్‌తో.. మంగళవారం ఒక్కరోజే రూ.270 కోట్ల వ్యాపారం జరిగినట్లు సమాచారం. బుధవారం రూ.300 కోట్ల సేల్స్ పెరగవచ్చని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మద్యం వ్యాపారులు భారీ స్టాక్‌తో సేల్స్‌కు రెడీ అయ్యారు. దీంతో వైన్ షాపులు, లిక్కర్ మార్టుల వద్ద మందుబాబుల కోలాహలం నెలకొంది. ఈ నేపథ్యంలో మద్యం దుకాణాల ముందు క్యూలైన్లలో మందు బాబులు హల్ చల్ చేస్తున్నారు.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ

**మొదటిపేజీ తరువాయి..**

పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్ధాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృద్ధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మీడియా సహకారం చాలా అవసరం. పోలీస్ శాఖలో 17 వేల పోస్టులు ఖాళీ ఉన్నాయి, వాటిని భర్తీ చేయాలి. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా



వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి, ముందుకు రండి. మావోయిస్టు పార్టీ నుండి బయటికి రండి. మావోయిస్టు పొలిట్ బ్యూరో సుజాత ఇటీవలే మావోయిస్టు పార్టీని వీడారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్మెంట్ జగన్ ఖండించారు. మావోయిస్ట్ నేత జగన్ ఇచిన స్టేట్మెంట్ అందరూ చూసాం. వీరి మధ్యలో సమస్యలు ఉన్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వం మావోయిస్టులకు అందించాల్సిన బెనిఫిట్స్ అందిస్తాం. సైబర్ క్రైమ్ నేరాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటాం. పోలీస్ సిబ్బంది స్కిల్స్ పెంచుతాం. బేసిక్ పోలింగ్ అండ్ విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తాము' అని కొత్త డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. నూతనంగా డిజిపిగా శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావును మర్యాద పూర్వకంగా కలిశారు. అదేవిధంగా, ఇంటలిజెన్స్ విభాగం అడిషనల్ డీజీగా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ కూడా సి.ఎస్ రామకృష్ణారావును మర్యాద పూర్వకంగా కలిశారు.

# తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణ రాష్ట్రంలో. . భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), . జగిత్యాల జిల్లా – రూరల్ మండలం చెల్గల్, .వనపర్తి జిల్లా – నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయనుంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ–ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు కొత్తగా మరో నాలుగు కేంద్రీయ విద్యాలయాలను కేటాయించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు తోడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం (యాస్పిరేషనల్ డిస్టిక్ట్), ములుగు జిల్లా కేంద్రం (గిరిజన ప్రాంతం), జగిత్యాల జిల్లా – జగిత్యాల రూరల్ మండలం చెల్గల, వనపర్తి జిల్లా – నాగవరం శివారులో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ నాలుగు విద్యాలయాలు మారుమూల ప్రాంతాల్లో.. నాణ్యమైన ప్రాథమిక, సెకండరీ విద్యను అందించడంలో కీలకం కానున్నాయని కిషన్ రెడ్డి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో విద్యాభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ధన్యవాదాలు చెప్పారు.గత రెండేళ్లలోనే కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో నాణ్యమైన సెకండరీ విద్యను అందించేందుకు రూ.400 కోట్లతో 832 పీఎం–శ్రీ స్కూల్స్‌ను మంజూరు చేసిందని కిషన్ రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా పీఎం శ్రీ స్కూల్స్ కోసం ఎక్కువ కేటాయింపులు అందుకున్న రాష్ట్రం తెలంగాణనే కావడం విశేషమన్నారు. సమగ్రశిక్షా అభియాన్ కింద గత రెండేళ్లలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం దాదాపు రూ.2వేల కోట్లు కేటాయించిందని వివరించారు. దాదాపు రూ.వెయ్యి కోట్లతో ములుగు జిల్లాలో సమ్మక్క, సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని కూడా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు.

# జాబితా సిద్ధం చేయండి

**మొదటిపేజీ తరువాయి..**

సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు.జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల నాగేశ్వర రావు జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా



ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

## బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

హైదరాబాద్,అక్టోబర్1(సాక్ష్యం): బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు,

# ఆర్బీఐ ద్రవ్యపరపతి విధానం ప్రకటన

## గతానికి బిన్నంగా యధాతథంగా రెపోరేటు
## జీఎస్టీ సవరణలతో ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు
## ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి

ముంబయి,అక్టోబర్1(సాక్ష్యం): ఆర్బీఐ ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ప్రకటించింది. రెపోరేట్‌ను మరోసారి యథాతథంగా ఉంచింది. విశ్లేషకుల అంచనాలకు భిన్నంగా వరుసగా రెండోసారి రెపోరేట్‌ను 5.5 శాతం వద్దే కొనసాగించింది. ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్ సమీక్షల్లో 0.25 శాతం చొప్పున కీలక రేట్లను తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్‌లో నిర్వహించిన సమావేశంలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు తగ్గించిన సంగతి తెలిసిందే. అలా మూడు వరుస సమీక్షల్లో కలిపి రెపోరేట్ 1శాతం తగ్గింది. ట్రంప్ టారిఫ్ ప్రకటనలు, అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఆగస్టులో మాత్రం



యథాతథంగా 5.5 శాతం వద్దే ఉంచింది. కాగా, 2026–27 ఆర్థిక సంవత్సరానికి వినియోగదారుల ధరల ఆధారిత సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4 శాతం లేదా అంతకంటే తక్కువ స్థాయిలో ఉండవచ్చని ఎస్‌బీఐ నివేదిక అంచనా వేసింది. జీఎస్టీ హేతుబద్ధీకరణతో అక్టోబర్‌లో అది మరింత తక్కువ ఉండే అవకాశముందని తెలిపింది. దాంతో కీలక వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్లు తగ్గించేందుకు హేతుబద్ధత ఉందని పేర్కొన్న సంగతి తెలిసిందే. కానీ అంచనాలకు భిన్నంగా ఈసారి రేట్‌ను యథాతథంగా కొనసాగించింది. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ తీసుకువచ్చిన జీఎస్టీ, ఇతర సంస్కరణలు దేశ ఆర్థికవృద్ధిపై అమెరికా సుంకాల ప్రభావాన్ని కొంతమేర భర్తీ చేస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో భాగంలో సుంకాలకు సంబంధించిన పరిణామాలు తగ్గే అవకాశం ఉందన్నారు. 2026 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాలను 6.5 నుంచి 6.8 శాతానికి ఆర్బీఐ సవరించిందన్నారు. దీంతో అనుకూల పరిస్థితులు, తక్కువ ద్రవ్యోల్బణం, ద్రవ్య సడలింపుల ద్వారా ఆర్థిక వృద్ధి అంచనా స్థిరంగా ఉందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో దేశీయ ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నట్లు తెలిపారు. మోదీ ప్రభుత్వం ప్రకటించిన వృద్ధిని ప్రేరేపించే విధాన సంస్కరణలు అమెరికా సుంకాల ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి సహకరిస్తాయని ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా పేర్కొన్నారు. సాఫ్ట్‌వేర్, సేవల ఎగుమతి బలంగా ఉందన్నారు. దేశంలోని 700.2 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు నిల్వలు 11 నెలల దిగుమతులను సరిచేయడానికి సరిపోతాయన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బలమైన చెల్లింపులు అవసరమన్నారు. ద్రవ్యోల్బణం గురించి మాట్లాడుతూ.. భారత ఆర్థికవ్యవస్థ అధిక వృద్ధిని నమోదు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రూపాయి ఆధారిత లావాదేవీలను పెంచే లక్ష్యంతో నేపాల్, భూటాన్, శ్రీలంకలోని ప్రవాసులకు భారత రూపాయిలలో రుణాలు ఇవ్వడానికి బ్యాంకులను అనుమతించాలని ఆర్బీఐ ప్రతిపాదించింది. వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి భారతదేశ ప్రధాన వాణిజ్య భాగస్వాముల కరెన్సీలకు పారదర్శక సూచన రేటును ఏర్పాటు చేయాలని సూచించింది..అదనంగా, కార్పొరేట్ బాండ్లు, వాణిజ్య పత్రాలలో పెట్టుబడులను అనుమతించడం, ప్రాంతీయ వాణిజ్యంలో రూపాయి ఏకీకరణను ప్రోత్సహించడం ద్వారా స్పెషల్ రూపీ వోస్ట్రో ఖాతా బ్యాలెన్స్‌ల వినియోగాన్ని విస్తరించాలని సూచించింది.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది ఏమనగా నా క్లయింట్ **ఎం. శ్రీ. జె. బందూలాల్, S/o. బలరామ్,** ఎస్ ఆర్ ఓ రంగా రెడ్డి (ఈస్ట్ ) వద్ద అసలు రిజిస్టర్డ్ గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ (లింక్) డాక్యుమెంట్ నం. **265/ 2007,** తేదీ: 11-10-2007న శ్రీ అసద్ అలీ S/o. షేక్ దావూద్ ద్వారా **శ్రీమతి జహెరా బేగం,** W/o. షేక్ అసద్ అలీకి అనుకూలంగా మరియు ఎస్ ఆర్ ఓ రంగా రెడ్డి (ఈస్ట్ ) వద్ద ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ (లింక్) డాక్యుమెంట్ నం. **7204/1988,** తేదీ: 25-05-1988న శ్రీ గుర్రం కిష్ట రెడ్డి S/o. వెంకట్ రెడ్డి, ప్రాతినిధ్యం వహిస్తున్న GPA హోల్డర్ శ్రీ వి సూర్యప్రకాష్ రెడ్డి ద్వారా **శ్రీ అసద్ అలీ** S/o. **షేక్ దావూద్**కి అనుకూలంగా ఉన్న పత్రాలను పోగొట్టుకోవడం జరిగింది. పైన పేర్కొన్న పత్రాలు ఎవరికైనా దొరికితే వాటిని క్రింద పేర్కొన్న కార్యాలయానికి తెలియజేయవచ్చు / అప్పగించవచ్చు. ఇంకా షెడ్యూల్ చేయబడిన ఆస్తిని తనఖా పెట్టడం ద్వారా రుణం పొందాలనుకుంటున్నట్లు నా క్లయింట్ పేర్కొంటున్నాడు. ఈ లావాదేవీపై ఎవరికైనా ఏదైనా క్లెయిమ్ / ఆసక్తి / వివాదం ఉంటే, ఈ ప్రచురణ తేదీ నుండి 7 (ఏడు) రోజులలోపు దిగువ సంతకం చేసిన వ్యక్తికి తెలియజేయవచ్చు, లేకుంటే, తదుపరి క్లెయిమ్‌లు / అభ్యంతరాలు స్వీకరించబడవు మరియు నా క్లయింట్ ముందుకు కొనసాగుతారు.

**ఆస్తి షెడ్యూల్**

ఆర్.ఆర్. జిల్లా, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కింద బాలాపూర్ రెవెన్యూ మండలంలోని బడంగ్‌పేట్ గ్రామంలో **ప్లాట్ నెం.43 పార్ట్**‌లోని సర్వే నెం.79 & 81 పార్ట్, **విస్తీర్ణం 162.0 చదరపు గజాలు** లేదా 135.45 చదరపు మీటర్లకు సమానమైన యావత్తు మరియు దీని సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 42, **దక్షిణం:** ప్లాట్ నెం.43 పార్ట్ & ప్లాట్ నెం. 56 పార్ట్ సర్వే నెం.81 **తూర్పు:** 25' వెడల్పాటి రోడ్డు, **పశ్చిమం:** ప్లాట్ నెం.17

**పి. సంతోష్ కుమార్, న్యాయవాది**
**#1-8-506/2/A/1, అద్నాన్ ఛాంబర్స్,**
**ప్రకాష్‌నగర్, బేగంపేట్,**
**సికింద్రాబాద్ - 500016.**
**ఫోన్ : 09440067560**

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది ఏమనగా నా క్లయింట్ **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, హైదరాబాద్ బ్రాంచ్** వారు దరఖాస్తుదారు **శ్రీ మొహమ్మద్ జబ్బర్‌కు** గృహ రుణాన్ని అందించేందుకు ప్రతిపాదిస్తున్నారని మరియు దరఖాస్తుదారు రంగా రెడ్డి జిల్లా, షాద్ నగర్ శివారు, షాద్ నగర్ మునిసిపాలిటీ, ఫరూఖ్ నగర్ మండలం, మల్లికార్జున కాలనీ, ఫరూఖ్ నగర్, సర్వే నం.192/ఎ/ఎఎ, ప్లాట్ నెం.13, 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటి నెం.3-58/1/a కొనుగోలు చేయాలనుకుంటున్నారని, పైన పేర్కొన్న ఆస్తికి సంబంధించిన ఒరిజినల్ రిజిస్టర్డ్ సేల్ డీడ్స్ డాక్యుమెంట్ నంబర్లు 2508/1989 dt.28/08/89 & 3900/2006 dt.22/02/2006 మరియు మార్ట్‌గేజ్ డీడ్ డాక్యుమెంట్ నంబర్ 14865/2006 dt.04/08/2006, **ఉత్తరం:** ప్లాట్ నంబర్ 12 సరోజమ్మ ప్లాట్, **దక్షిణం:** ఎన్. ఆదివయ్య భూమి, **తూర్పు:** 33' వెడల్పు రోడ్డు & **పడమర:** కరీం ఓపెన్ ప్లేస్, సంబంధించినవి తప్పిపోయాయి/ పోయాయి మరియు కనిపించటం లేదని సాధారణ ప్రజలకు మరియు హక్కుదారులకు ఇందుమూలంగా తెలియజేస్తున్నాము,

ఎవరైనా వ్యక్తి / హక్కుదారులు దాని స్వాధీనం ఉన్నట్లయితే 7 రోజుల్లోపు మాకు తిరిగి ఇవ్వవచ్చు, అలా చేయకపోతే ఆస్తి ఎన్‌కంబ్రన్స్ నుండి విముక్తి పొందిందని మరియు తనఖాదారుగా నా క్లయింట్‌పై మరియు తనఖాదారుగా **వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్‌పై** ఉన్న ఏదైనా క్లెయిమ్ నల్ / శూన్యం మరియు అసమర్థమైనదిగా పరిగణించబడుతుంది, లేకుంటే ఆ ఆస్తిపై ఏ వ్యక్తికి ఎటువంటి క్లెయిమ్, ఆసక్తి లేదా డిమాండ్ లేదని పరిగణించబడుతుంది.

B. **నాగేందర్ రావు** B.Sc., DPM.,LLB.
**అడ్వొకేట్ & నోటరీ**
ఆఫీస్: 128/C, ఎస్.ఆర్. నగర్ కాలనీ
హైదరాబాద్ - 500038,
(మొబై): 9391011961

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు

## జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ
## ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు

హైదరాబాద్,అక్టోబర్1(సాక్ష్యం): తొమ్మది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నిస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలిసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద



ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున డప్పు చప్పుళ్లు, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

**IDBI BANK**
CIN: L65190MH2004GOI148838
**IDBI బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, D. నం: 5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్ 500001, ఫోన్: 040 67694219, www.idbibank.in, ఇమెయిల్: dv.krishna@idbi.co.in**

**అనుబంధం-IV {రూల్ 8(1)}**
**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కోసం )**

కింద సంతకందారు IDBI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 3తో చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమం, 2002లోని అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీతలు శ్రీ జగదేశ్వర్ రావు జల్లా, శ్రీ గంగా రామ్ జల్లా మరియు హామీదారు శ్రీ రవి చంద్ర బి వారిని డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం రూ. 6,69,529 (రూపాయలు ఆరు లక్షల అరవై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) 17.07.2025 నాటి నుండి వర్తించే వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మరియు దానిపై ఖర్చులను నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 16.07.2025న డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని 01 అక్టోబర్ 2025న స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు IDBI బ్యాంక్ లిమిటెడ్ వారి 29-09-2025 నాటికి రూ.6,88,973 (రూపాయలు ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల డెబ్బై మూడు మాత్రమే) + దానిపై వర్తించే వడ్డీ మరియు ఛార్జీలకు లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టి సారించాలని కోరడం జరుగుతుంది.

**స్థిరాస్తి యొక్క వివరణ**

రంగారెడ్డి జిల్లా కాప్రా మునిసిపాలిటీలోని ఘట్కేసర్ మండలంలోని, SRO ఉప్పల్ పరిధిలోని ఓల్డ్ విలేజ్ చెర్లపల్లిలోని సర్వే నెం. 188 లోని ప్లాట్ నెం. 113 వెస్ట్రన్ పార్ట్ లోని, బ్లాక్ నెం. 2, 112.5 చదరపు గజాలు లేదా 94.05 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఆ మొత్తం భాగం మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 104, దక్షిణం: 30 ''వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 113 తూర్పు భాగం, పశ్చిమం: ప్లాట్ నెం. 114.

**తేదీ: 01-10-2025**
**స్థలం: హైదరాబాద్.**
సం /-
**అధీకృత అధికారి**

**IDBI BANK**
CIN: L65190MH2004GOI148838
**IDBI బ్యాంక్ లిమిటెడ్, 3వ అంతస్తు, D. నం: 5-9-89/1 మరియు 2, చాపెల్ రోడ్, హైదరాబాద్-500001, తెలంగాణ, www.idbibank.in, ఇమెయిల్: dv.krishna@idbi.co.in**

**అనుబంధం-IV [ రూల్ 8(1)]**
**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కోసం )**

కింద సంతకందారు IDBI బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)లోని సెక్షన్ 13(12) మరియు రూల్ 3తో చదవబడిన సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమం, 2002లోని అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీత శ్రీ. వీరు ధనావత్ మరియు శ్రీమతి బుజ్జి ధనావత్‌లను 22.07.2025 నాటికి 7,93,364.00 (రూపాయలు ఏడు లక్షల తొంభై మూడు వేల మూడు వందల అరవై నాలుగు మాత్రమే) డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని, వర్తించే వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మరియు దానిపై ఖర్చులను నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 29.02.2024న డిమాండ్ నోటీసు జారీ చేశారు.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున,సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద వివరించిన ఆస్తిని 30 సెప్టెంబర్ 2025న స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది.

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు IDBI బ్యాంక్ లిమిటెడ్ 28-09-2025 నాటికి రూ.8,08,059.00 (రూపాయలు ఎనిమిది లక్షల ఎనిమిది వేల యాభై తొమ్మిది మాత్రమే) మొత్తంతో పాటు వర్తించే వడ్డీ, యాదృచ్ఛిక ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులకు లోబడి ఉంటాయి.

సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేసుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను రుణగ్రహీత దృష్టి సారించాలని కోరడం జరుగుతుంది

**స్థిరాస్తి యొక్క వివరణ**

రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, వనస్థలిపురం మునుగనూరు గ్రామం మరియు గ్రామపంచాయతీ, సర్వే నెం.66లో, ప్లాట్ నెం.98 దక్షిణ భాగంలో 165 చదరపు గజాలు లేదా 137.95 చదరపు మీటర్లు (330 చదరపు గజాలలో) విస్తీర్ణం, గ్రౌండ్ ఫ్లోర్‌లో 988 చదరపు అడుగుల ప్లింత్ వైశాల్యం RCC రూఫ్‌తో, కొత్తగా నిర్మించిన ఇంటి యొక్క యావత్తు మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం.98 ఉత్తర భాగం, దక్షిణం: ప్లాట్ నెం.97, తూర్పు: 25'వైడ్ రోడ్, పశ్చిమ ప్లాట్ నెం.101

**తేదీ: 30-09-2025**
**స్థలం: హైదరాబాద్.**
సం /-
**అధీకృత అధికారి**

## మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు

– తాజా మాజీ సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్



**తూప్రాన్ అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** తూప్రాన్ మహంకాళి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గా భవాని మాత వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, చందాయిపేట సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో తన మిత్రులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుర్గా భవాని సేవా సమితి అధ్యక్షుడు శాడ కోటేశ్వరరావు, సర్పంచ్ బుడ్డ భాగ్యరాజ్ ను ఘనంగా శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గా భవాని మాత ఆశీస్సులతో బుడ్డ భాగ్యరాజ్ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, సుఖ శాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ కుమ్మరి రమేష్, గెంటియాల నాగరాజు, పన్నీరు రాము, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాబోయే సర్పంచ్ అక్బర్ భాయ్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాత్ రెడ్డి విజయ సేనారెడ్డిలకు ఘన సన్మానం



**మెదక్ అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం మూసాపేట గ్రామానికి చెందిన ప్రభాత్ రెడ్డి డీఎస్పీగా ఎంపిక కావడం పట్ల . పీ ఆర్ టీ యు బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం నాడు చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామానికి చెందిన అల్లి విజయసేనారెడ్డి గ్రూప్ 2 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 259 వ ర్యాంకు సాధించి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా ఉద్యోగం సాధించడం పట్ల మెదక్ పట్టణంలోని కోదండ రామాలయంలో పీఆర్టీయూ హవేలీ ఘనపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విజయసేనారెడ్డి ప్రస్తుతం మక్కరాజుపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాడు. ఈ కార్యక్రమంలో. పీ ఆర్ టీ యు బాధ్యులు ఎల్. మల్లారెడ్డి, నరేందర్ రెడ్డి, పాల్గొన్నారు.


## బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడుగా పుల్లూరు ఉమేశ్ నియామకం



**సిద్దిపేట అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** బీఎస్పీ పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షుడి గా పుల్లూరు ఉమేశ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూలే ,అంబేద్కర్, కాన్సిరాం బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆశయాలు, ప్రజల అండతో జిల్లా లో బహుజన జెండా ఎగర వేస్తామని అన్నారు. బహుజనుల రాజ్యాధికారానికై నిరంతరం పనిచేస్తానని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతానని జిల్లాలో పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థి నాయకుడిగా మొదలైన తన ఉద్యమ జీవితంలో దేశంలోనే మూడో అతిపెద్ద జాతీయ రాజకీయ పార్టీగా ఉన్న బీఎస్పీకి జిల్లా అధ్యక్షుడు నియమించిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్, తన నియమాకానికి సహకరించిన జాతీయ సమన్వయకర్త అతార్ సింగ్ రావు ఎక్స్ ఎమ్మెల్సీ సురేష్ ఆర్య రాష్ట్ర కోఆర్డినేటర్లు దయానందరావు మీసాని రామచంద్రం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. నా నియామకం కోసం సహకరించిన బిఎస్పి రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు అసెంబ్లీ నాయకులు మండల కమిటీ, కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు.

## దసరా విజయోస్తూ చిత్ర ఆవిష్కరణ

**సిద్ధిపేట అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** దసరా విజయదశమి పండుగను పురస్కరించుకుని రుస్తుం ఆర్ట్ గ్యాలరీలో దసరా విజయోస్తూ చిత్రంను అంతర్జాతీయ చిత్రకారుడు రుస్తుం బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు కేవలం ఉత్సవాలు మాత్రమే కాదు, సంస్కృతుల పునరేకీకరణకు, జీవితాలకు పునరుత్తేజం ఇచ్చే సందర్భాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ అధ్యక్షురాలు జులేఖ రుస్తుం, సర్జన్ వంశీకృష్ణ, తౌసిఫ్, బాలకృష్ణారెడ్డి, నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్ రుబీనా రుస్తుం, సాధిక్ మహ్మద్ రహీం తదితరులు పాల్గొన్నారు.



## సిద్దిపేటలో బీఆర్ఎస్ పునాదులు కదులుతున్నాయి

డీసీసీ ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ ముదిరాజ్



**సిద్ధిపేట రూరల్ అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** సిద్ధిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలపడుతోందని, ఇకపై బిఆర్ఎస్ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని డిసిసి ప్రధాన కార్యదర్శి చింతల రాజ్ వీర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన వేయలేకరుల సమావేశములో మాట్లాడుతూ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ నాయకత్వంలో కాంగ్రెస్ బీసీలు, యువతతో పాటు అన్ని వర్గాలను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 శాతం బిసి రిజర్వేషన్లు ప్రకటించడాన్ని ఆయన హర్షించారు. ఇది కేవలం ఎన్నికల వాగ్దానం కాదని, బిసిల సామాజిక హక్కు, దశాబ్దాల ఆవేదనకు సమాధానమన్నారు. సగం జనాభా ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు . హరీష్ రావు వణుకు మొదలైందన్నారు బిఆర్ఎస్ తమ ఉనికిని కాపాడుకోవడానికి కాంగ్రెస్పై బాకీ కార్డు ప్రచారం మొదలు పెట్టిందని . కానీ అదే గ్రామాల్లో బిఆర్ఎస్ నేతలే రిజర్వేషన్లకు జైకొడుతున్నారన్నారు. పది సంవత్సరాలపాటు ఇంటికో ఉద్యోగం, కేజీ టు పిజి, దళితులకు మూడెకరాల భూమి, ఇల్లు, బిసి%–%దళిత బంధు, రైతు రుణమాఫీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం వంటివి ఎటువంటి హామీలు నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు జడ్పీటిసి స్థానాలు, మెజారిటీ ఎంపిటిసి, సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకుని, త్వరలోనే సిద్దిపేట గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావుపేట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగుల అశోక్, జక్కపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాట్ల రాజు, ఉపాధ్యక్షుడు పల్లె ప్రశాంత్, మండల సీనియర్ నాయకులు పల్లె పర్శరాములు, నిరుగొండ దేవయ్య, మైనారిటీ గ్రామ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం, ఎస్సి సెల్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చుంచు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రులు

– మహిషాసుర మర్దినిగా పూజలు అందుకున్న దుర్గామాత
– పాదయాత్రగా వెల్లి దుర్గామాతను దర్శించుకున్న గజినీ వెంకట్ గౌడ్





**కొల్చారం అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** కొల్చారం మండల వ్యాప్తంగా దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రంగురంగుల మండపాలలో విద్యుత్తు దీపాల అలంకరణల మధ్య అమ్మవారు పదవ రోజు మహిషాసురమర్ధిని(సిద్ధిదాత్రి)దేవి రూపంలో అమ్మవారి అలంకరణ మరియు భక్తులకు దివ్యదర్శనం ఇవ్వగమండల కేంద్రం శివాలయం అవరణలో ఏర్పాటుచేసిన మండపం వద్ద అమ్మవారికి పదవ రోజు పాలట జయంతి శివకుమార్ గౌడ్ దంపతులు వేద పండితులు కోలా చల శ్రీనివాస శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య వైబవంగా పూజ నిర్వహించారు. మాల ధారణ చేసిన భక్తులకు ముత్యం రఘు ఆధ్వర్యంలో నవరాత్రులు అన్నదానం అల్పాహారం అందిస్తున్నారు. అప్పాజీ పల్లి గ్రామంలో బురుజు గడ్డ పై ఏర్పాటు చేసిన మండపం వద్ద మాలధారణ చేసిన స్వాములతో మాజీ సర్పంచ్ గజినీ వెంకట్ గౌడ్ కలిసి ఏడుపాయల దుర్గాభవాని మాతా వద్దకు ఉదయాన్నే పాదయాత్ర గా వెళ్లి దుర్గమ్మ దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ప్రసాదం స్వీకరించారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జూలకంటి సంగమేశ్వర్, గంగసాని రాజిరెడ్డి ,చౌరి గారి చిన్న రాములు, పట్లూరి నర్సింలు, నింగోళ్ల చెన్నయ్య,బొజ్జ వెంకటరమణ, భాస్కర్, ఆకుల సిద్ధిరాములు, కుమ్మరి నాగరాజు, అశోక్ గౌడ్, శివకుమార్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీధర్ గౌడ్, దుర్గాప్రసాద్ గౌడ్, తమ్మలి సంతోష్, దేవన్న గారి ప్రశాంత్, ఎండుగుల కృష్ణ, పెద్దాపురం రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగ రోజు పస్తులున్న మునిసిపల్ కార్మికులు పట్టించుకోని అధికారులు

– యూనియన్ అధ్యక్షులు కె నర్సిములు ఆరోపణ



**జహీరాబాద్, అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** మునిసిపల్ కార్మికులులకు రావాల్సిన రెండు నెలల వేతనాలు ఇవ్వలని ఏ.ఐ టి.యు.సి యూనియన్ ఆధ్వర్యంలో మునిసిపల్ కార్యాలయం ధర్నాకు దిగడం జరిగింది. అనంతరం మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. నర్సిములు మాట్లాడుతూ రెండూ నెలలుగా వేతనాలు ఇవ్వక పోవడంతో కార్మికుల కుటుంబాలు పెద్దా పండగైనా దసరా పండగను జరుపకో లేక పోతున్నారని అయన అన్నారు. అధికారుల తప్పి దాలవలన కార్మికులు పస్తులు వుండే పరిస్థితి వచ్చిందని రాష్టంలో అన్ని మునిసిపల్ లో రెండు నెలల వేతనాలు ఇచ్చారని జహీరాబాద్ మునిసిపల్ లోని కార్మికులకు ఎందుకు ఇవ్వడం లేదో చేప్పాలని అయన అన్నారు. రెండు నెలల వేతనాలు ఇవ్వక పోవడంతో కార్మికులు ఇంటి అద్దెలు కట్టక పోవడంతో ఓనర్లు ఇండ్లు కాళీ చేయండి అంటున్నారు. కిరాణా షాప్ వారు సరుకులు ఇవ్వమంటున్నారు. పండగ వచ్చింది కొత్త బట్టలు తెచ్చుకొందా మన్నా వేతనలు రాకపై ఇంట్లో పండుగ చేస్కుందమ్మన్నా పస్తులు వుండే పరిస్థితి వచ్చింది కార్యాలయంలో అధికారులు రోజువారీ కలక్షన్ లు చేస్తున్నారు అయినా కలక్షన్లు ఏ టుపోతున్నాయి వచ్చిన కలక్షన్లు కాంట్రాక్టర్లకు మాత్రమే పోతున్నాయి మరి వేరే జిల్లాలో జనరల్ ఫండ్ నుండి కార్మికులకు వేతనాలు ఇస్తూన్నారు. మరి జహీరాబాద్ మునిసిపల్ కమిషనర్ ని అడుగుతే జనరల్ ఫండ్ నుండి ఇవ్వమంటే అందులో డబ్బులు లేవు అంటున్నారు. ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు. వచ్చిన కలక్షన్ కాంట్రాక్టర్లకె వెళు తున్నాయని అన్నారు. అందుకని అక్టోబర్ నెలతో మూడవ నెల నడుస్తుందని రెండు మూడు రోజులో కార్మికులకు వేతనాలు ఇవ్వకుంటే దీపావళి పండుగ ముందు విధులు బైష్కరించి సమ్మె లోకి వెళ్తామని అయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యకర్మములో నర్సిములు, రమేష్, గౌస్, సురేష్, సలీమ్, వెంకట్, అనిల్, బాబులు, రవి, చేరన్, వాహిద్ మియా, మారుతీ, కృష్ణ, గణేష్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

### దసరా పండగ సందర్భంగా పేదలకు

## నూతన వస్త్రాలు అందజేసిన మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

– పదవులు ఎప్పుడు శాశ్వతం కాదు – దుబ్బాక నియోజకవర్గం ప్రాంత ప్రజలతో 30 ఏళ్ల అనుబంధం
– ఆపద ఎక్కడ ఉంటే అక్కడ ఉంటా మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్



**రాయపోల్ అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** పేద ప్రజలకు తోచిన విధంగా సహాయం చేస్తేనే ఎల్లప్పుడూ జీవితంలో గుర్తు ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ పారుఖ్ హుస్సేన్ అన్నారు. బుధవారం రాయపోల్ మండలంలోని తిమ్మక్కపల్లి గ్రామంలో మాజీ జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి తో కలిసి పలువురికి దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ రంజాన్ పండుగకు ముస్లిం సోదరులకు బట్టలను నిత్యవసర సరుకులను అందజేయడం జరుగుతుందని. అదేవిధంగా దసరా పండుగ సందర్భంగా హిందువులకు బట్టలను అందజేయడం జరుగుతుందని తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు అందించడంతో ఎంతో సంతోషం కలిగిస్తుందని గుర్తు చేశారు. తాను ఓట్ల కోసం రాలేదని పార్టీలకు అతీతంగా నిరుపేదలకు సహాయం అందించేందుకు ముందు వరుసలో ఉన్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పేదలకు. వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని. గత ప్రభుత్వ ఆయాయంలో కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు నిరుపేదలకు అందించి తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలిపిన ఘనత కెసిఆర్ కి దక్కుతుందని తెలిపారు. పదవులు వస్తాయి పోతాయనిపేద ప్రజలకు సేవలు చేయడం తాను ఎప్పుడు మరువనని స్పష్టం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు ఇప్ప దయాకర్. మండల నాయకులు రాజిరెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి. ఉమ్మడి మండల బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత కింది మంజూర్ తదితరులు పాల్గొన్నారు.



## సమాజానికి స్ఫూర్తి బుద్ధిజం

– ప్రపంచాన్ని మేల్కొలిపిన బోధి సూత్రాలు – బుద్ధుని ఆశయాలను అనుసరించిన అంబేద్కర్
– బీఆర్ఎస్ హయాంలో బుద్ధవనం – మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు





**సిద్ధిపేట, అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** బుద్ధుని బోధనలు ప్రజల్లో జ్ఞానోదయాన్ని కలిగించి మంచి సమాజం వైపు మేల్కొలిపే శక్తి కలిగినవని , అవి నేటి సమాజానికి స్ఫూర్తి అని మాజీ మంత్రి , ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. మహారాష్ట్ర నాగ్పూర్లో జరగనున్న దీక్షభూమి సభకు వెళ్తున్న యాత్రికులకు హరీష్ రావు జెండా ఊపి యాత్రను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించి దేశానికి దిశానిర్దేశం చేసిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందరికీ స్ఫూర్తిదాయక మహానుభావుడని, ఆయన అడుగుజాడల్లో నడవాలని మన అందరికీ తపన ఉండాలన్నారు . అంబేద్కర్కు స్ఫూర్తి గౌతమ బుద్ధుడు. బుద్ధుడు ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక శక్తి అని, ప్రశాంత జీవనానికి, దుఃఖ విముక్తికి దారి చూపించేవి ఆయన బోధనలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నాగార్జునసాగర్ వద్ద బుద్ధవనం నిర్మించిందని, దానికి ప్రత్యేక చైర్మన్ నియమించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు .కొత్త సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి, పక్కనే అతి ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని అన్నారు. ప్రతి విజయదశమి రోజున నాగపూర్ లో బుద్ధుని ఉత్సవాలు జరుగుతున్నాయని, ఆ ప్రాంగణం అంబేద్కర్ వారసత్వానికి సజీవ సాక్ష్యంగా నిలిచిందన్నారు. దీక్షభూమి వైపు సిద్దిపేట ప్రజలు వేసే ప్రతి అడుగు అంబేద్కర్ బుద్ధ ఆశయాల సాధన దిశగానే కొనసాగుతుందనడం మనందరికీ గర్వకారణమన్నారు.

### మృతుడు కుటుంబానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్థిక సహాయం



**కొమురవెల్లి, అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** మండల కేంద్రానికి చెందిన గాడిల రాములు అనారోగ్యంతో కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆ సందర్భంలో కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.5,000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఎప్పుడైనా ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు, బి.ఆర్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# " షరం " లేని " రేషన్ డీలర్ " వ్యవస్థ..

- ప్రకాశం జిల్లాలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా అమ్ముకుంటున్న కొందరు డీలర్లు..?
- జిల్లాలో పౌర సరఫరా శాఖలో కొందరు అవినీతిపరులు..?
- ఒక్కొక్క డీలర్ నుండి రెవిన్యూ శాఖకు నెలకు రూ.2500/-లంచం అంటా..?
- రేషాన్ కొనుగోలు.. పలు రైస్ మిల్లులలో ఆపై రీసైకింగ్ సన్నబియంగా చేసి విక్రయాలు..?
- అవినీతిమయంలో జిల్లాలో కొందరు విజిలెన్స్ అధికారులు..?
- పిడిఎస్ బియ్యం అక్రమాల్లో కొందరు డీలర్లదే కీలక పాత్ర..!
- లబ్ధిదారులకు రూ.10/-ఇచ్చి..వాటిని చిరువ్యాపారులు దళారులకు రూ.40/-అమ్మకాలు
- కొందరు ప్రజా ప్రతినిధులకు ప్రతినెలకు రూ.25 లక్షలు వాటాలంటా..?



**ఒంగోలు బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** ప్రకాశంజిల్లాలో సబ్సిడీ రేషన్ బియ్యం అక్రమ దందా జోరుగా సాగుతున్నది.కొన్ని రైస్‌మిల్లుల కేంద్రంగా ఈ దందా నడుస్తున్నప్పటికీ,సంబంధిత శాఖాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు.పెద్ద తిమింగలాలను వదిలిపెట్టి చిన్న చేపలను పట్టుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి.అక్రమ రేషన్ బియ్యం రైస్ మిల్లులకే గాకుండా ఇతరత్రా మధ్య దళారులు రైలు మార్గం గుండా చెన్నై,మహారాష్ట్ర,డిల్లీ,కర్ణాటక,తమిళనాడు వంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు.ఈ దందాతో ఆయా వర్గాలు లక్షలాధి రూపాయలు ఆర్జిస్తున్నారు. అధికారులకు కూడా పెద్ద ఎత్తున ముడుపులు ముడుతున్నాయనే ప్రచారం జరుగుతున్నది.రైస్ మిల్లర్లు మాత్రం ఆ బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి తిరిగి పౌరసరఫరాల శాఖకే లెవీ కింద ఇస్తున్నారని తెలుస్తున్నది.ఈ బియ్యాన్ని పాస్ చేసే విషయంలో సంబంధిత శాఖాధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని సమాచారం.పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం డీలర్ల నుంచి దళారులకు,దళారుల నుంచి మిల్లర్లకు వెళ్ళిపోయి.చివరికి పెద్దపెద్ద వ్యాపారుల జేబులు నింపుతోంది.రేషన్ బియ్యాన్ని రీసైక్లింగ్ చేస్తూ ఏటా అక్రమార్కులు కోట్లాదిరూపాయలు దోచేసుకుంటున్నారు.ఈ దశల్లో ఎక్కడా కూడా ప్రభుత్వం విధించిన నియమనిబం ధనలను పాటించేవారు ఉండరు.అయినా అలాంటి అక్రమార్కుల కొమ్ముకాస్తూ కొంతమంది అధికారులు, సిబ్బంది సైతం అవినీతికి తెరతీస్తుండడంతో ఆ పెద్దల అక్రమార్జనకు వీరు కూడా దారులు తీసినట్లవుతోందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు చేరాల్సిన బియ్యాన్ని దొడ్డిదారిన మిల్లులకు చేర్చి,అక్కడ వాటికి మళ్ళీ పాలిష్‌పెట్టించి రక రకాల బ్రాండ్ల పేరుతో మార్కెట్లోకి తీసుకొచ్చి అమ్ముకుంటూ ప్రభుత్వానికి కుచ్చుటోపీ పెట్టేస్తున్నారు.ధనాశాపరులైన కొంతమంది అవినీతి అధికారుల అండదండలతో జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారం నేటికీ జోరుగా సాగుతూనే ఉంది.ప్రకాశంజిల్లాలో గల కొన్ని రైసుమిల్లులు,ముఖ్యంగా మార్కాపురం పట్టణంలో నుండి రేషన్ మాఫియా బడా నేత రేషన్ బియ్యంతో తన సామ్రాజాన్ని విస్తరించుకున్నట్లుగా విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా చీమకుర్తి,సంతమాగులూరు, కనిగిరి, గిద్దలూరు, చీరాల, యర్రగొండపాలెం మొదలగు ప్రాంతలలో యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ యొక్క ప్రాంతలలోని రైసుమిల్లులు ఈ అక్రమవ్యాపారానికి కేంద్రంగా మారిపోయాయని తెలుస్తోంది.పేదలకు ప్రభుత్వం పంపిన రేషన్ బియ్యాన్ని సేకరించి,మిల్లులో సైగ్గా దాచిపెట్టి నిల్వలు పేర్చుకుని,ఆ తర్వాత సందుచూసుకుని పాలిష్ పెట్టించి వాటిని కొత్తసంచుల్లో కొత్త బ్రాండ్ల పేరుతో ఎక్కువ ధరలకు అమ్మేసు కుంటుండడం కొంతమంది మిల్లర్లకు వెన్నతో పెట్టిన విద్య.ఏళ్ళ తరబడి ఈ దందా ఇలా సాగుతున్నా పట్టించుకునే నాథులు లేకపోవడంతో అక్రమార్కులు ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తూ,పేదల బియ్యం దోచుకుంటూ అక్రమంగా కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.జిల్లా కలెక్టర్ తదితర ఉన్నతాధికారులు ఇకనైనా ఈ అక్రమార్కుల పై కొరడా ఝుళిపించకుంటే ఈ అక్రమాలకు ఇక అడ్డుఅదుపూ ఉండనే ఉండదని ప్రజలు భావిస్తున్నారు.

**రేషన్ బియ్యం అక్రమాల్లో కొందరు డీలర్లదే కీలకపాత్ర..?**

రేషన్ బియ్యం అక్రమాల్లో డీలర్ల పాత్ర కీలకం కొన్ని చోట్ల డీలర్లే బియ్యం వ్యాపారం చేస్తున్నారు.రేషన్ డీలర్లే అక్రమార్కులతో చేతులు కలిపి రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు.సంభందిత అధికారులకు ముడుపులు చెల్లించి తిరిగి డీలర్‌షిప్ తీసుకుంటున్నారు.మొత్తానికి రేషన్ అక్రమ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది.

**బియ్యం తరుగుతోనే అవినీతి మొదలు..!**

పేదలకు సరఫరా చేస్తున్న బియ్యం తరుగు రేషన్ కార్డుదారులకు శాపంగా మారింది.ప్రభుత్వం చౌక ధరల దుకాణం ద్వారా కార్డుదారులకు ప్రతినెల ఒక్కొక్కరికి కిలోకి రూ.10/- చొప్పున బియ్యం అందిస్తోంది.మండల స్థాయి నిల్వ కేంద్రం నుంచి పంపిణీ బియ్యం బస్తాల్లో తక్కువ బరువు ఉంటోంది. క్వింటాల్ పై దాదాపు మూడు,నాలుగు కిలోల తరుగును భరించాల్సివస్తోంది.ఈ ప్రభావం పరోక్షంగా రేషన్ కార్డుదారుల పై పడుతోంది.ఇప్పటికైనా జిల్లావ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ,విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ ,రెవిన్యూ,పోలీస్ శాఖ అధికారులు సంయుక్తంగా ఏర్పడి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడితే సామాన్య పౌరుడికి కనీసం ఒక్క కేజీ రేషన్ బియ్యం తీసుకుండే అవకాశం ఏర్పడిందంటూ సామాజిక మేధావులు సిగ్గు(షరం)తో తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

## సిర్గాపూర్ జెడ్పీటీసీ బరిలో ఎంఐఎం అభ్యర్థి



**నారాయణఖేడ్ అక్టోబర్ 1( సాక్షం న్యూస్ )** జర్నలిస్ట్ పైక్ ఫయాజ్ ) త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానానికి ఎంఐఎం పార్టీ తరపున అభ్యర్థి బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానం జెనరల్ (మహిళ)కు కేటాయించబడటంతో, ఎంఐఎం పార్టీ పోటీ చేసే అవకాశముందని స్థానిక నేతలు అంచనా వేస్తున్నారు. ఈ అంశంపై స్పందించిన ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ మాట్లాడుతూ "ఎంఐఎం పార్టీ తరపున పోటీ చేసి గెలుపునందించే స్థానాలను పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరియు జిల్లా ఇన్‌ఛార్జ్‌లతో చర్చించి, అధికారికంగా ప్రకటిస్తాము" అని తెలిపారు.

## హక్కుల సాధనకు కురుమలంతా ఐక్యతగా ఉండాలి



**నర్సంపేట అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్ ) :** హక్కుల సాధనకు కురుమ కులస్తులంతా ఐకమత్యంగా ఉండాలని బీరప్ప కురుమ కులసంఘం అద్యక్షుడు బుడిగొండ బిక్షపతి పిలుపునిచ్చారు. బీరప్ప కురుమ కుల సంఘం తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులో ని అమర వీరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఒగ్గు కళాకారుల ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గ్రీన్ రీసార్ట్ లో బీరప్ప కురుమ కుల సంఘం వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ డివిజన్ లో అత్యధిక శాతం వున్న కురుమలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని,అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గా వాడుకుంటాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటైనా కురుమ లంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని మన హక్కులు సాదించుకోవాలని అన్నారు.ఈసభలో కెంచ కుమారస్వామి, కాట్ల భద్రయ్య, కోరె సుదాకర్, కంకల పృథ్వి, కంచు ప్రభాకర్ , చీర అశోక్, బాల్ రాజ్, కోరె కుమారస్వామి, చీర అశోక్, దయ్యాల బాల రాజ్, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బిడ్డకు డీఎస్పీ ఉద్యోగం

– లింగాపూర్ యువకుడి విజయ గాథ



**నారాయణఖేడ్ అక్టోబర్ 01( సాక్షం న్యూస్ )** జర్నలిస్ట్ ( పైక్ ఫయాజ్ ) నిరుపేద రైతు కుటుంబంలో పుట్టిన కుమారుడు కష్టపడి చదివి డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించి సత్తా చాటాడు. మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి శివరామనందం ఇటీవల వెలువడిన గ్రూప్–1 ఫలితాల్లో ప్రతిభ కనబరిచి ర్యాంకు సాధించాడు. కుమ్మరి నర్సింహులు, మల్లమ్మలకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. నలుగురు పిల్లల చదువు, జీవనాధారం కోసం రెండు ఎకరాల పొలం సాగు చేస్తూ కుటుంబాన్ని పోషించారు. చిన్న కుమారుడు శివరామనందం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య పూర్తి చేశాడు. 7వ తరగతి వరకు హన్మంత్రావుపేటలో చదివి, 10వ తరగతి లింగంపల్లి గురుకులంలో పూర్తి చేశాడు. తరువాత శ్రీతేజ జూనియర్ కాలేజీలో ఉచితంగా ఇంటర్మీడియట్ పూర్తి చేసి, సేయింట్ ఆంటోనీస్‌లో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో ఎంసీఏ పూర్తి చేశాడు. కష్టపడి చదివిన ఫలితంగా నాలుగేళ్ల క్రితం కస్టమ్స్ ఇన్స్పెక్టర్గా ఎంపికయ్యాడు. అయితే చెన్నైలో విధులు రావడంతో తిరస్కరించాడు. లక్ష్యం గ్రూప్–1 ఉద్యోగం కావడంతో నిరంతరం కష్టపడి చదివి డీఎస్పీ ఉద్యోగాన్ని సాధించాడు. లింగాపూర్ గ్రామంలో ఈ విజయంతో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. గ్రామస్తులు మిఠాయిలు పంచుకొని శివరామనందం కుటుంబాన్ని అభినందించారు. "చదువు, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని శివరామనందం నిరూపించాడు" అని గ్రామ పెద్దలు అన్నారు.

## ఎన్నికల హామీలను
# విస్మరించిన పాలక పార్టీల అభ్యర్థులను ఓడించాలి

– ఎంసీపీఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట అక్టోబర్ 1 (సాక్ష్యం న్యూస్):** ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, జిల్లా వ్యాప్తంగా అవకాశం ఉన్న ప్రతి చోట పోటీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు అలాగే ప్రజలు ప్రలోభాలకు గురి కాకుండా నీతి నిజాయితీ స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన అభ్యర్థులను ఎన్నుకునేందుకు సిద్ధపడాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ పిలుపునిచ్చారు. ఎంసిపిఐ(యు) డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ సహాయ కార్యదర్శి కామ్రేడ్ కొత్తకొండ రాజమౌళి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయని ఈక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికలు నోటిఫికేషన్ రావడం ఆహ్వానించదగిందని గ్రామాల్లో ప్రజలు ఓటర్లు డబ్బు మద్యం లకు లొంగకుండా చిత్తశుద్ధి కలిగి అవగాహన కలిగిన అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయత్త%శీ% కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీలు ఇచ్చి విస్మరించిన పాలక పార్టీలకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే షెడ్యూల్ తొమ్మిది లో చేర్చాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఎన్నికల ఆయుధంగా ఉపయోగించుకోవడం సిగ్గుచేటన్నారు. డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో సమావేశాలు గురించి పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేసి ఆమోదం కోసం పై కమిటీ పంపాలని కోరారు. గ్రామాల్లో పేరుకపోయిన సమస్యల పరిష్కారానికి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న నాగెల్లి కొమురయ్య ఎల్లబోయిన రాజు గాజుల వెంకటయ్య మహమ్మద్ అల్లి సాబ్ బుడిమే సురేందర్ బత్తిని కుమారస్వామి కర్నే సాంబయ్య జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.ం

## జిల్లాలోని ప్రజలందరికీ, జిల్లా అధికారులకు
## కుటుంబ సభ్యులందరికీ విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు: కలెక్టర్

– అమ్మవారి చల్లని దీవెనలతో అందరూ సుఖసంతోషాలతో,
శాంతి సౌభాగ్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 1అక్టోబర్** అక్టోబర్ 2 విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని దసరా సందర్భంగా కలెక్టర్లు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయాన్ని గుర్తుచేస్తూ, ప్రజలు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తాయి. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, జిల్లా సుభిక్షంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. పండుగను ఆనందోత్సా హాలతో జరుపుకోవాలని, ఈ దసరా జిల్లా ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కలెక్టర్ అన్నారు. జగన్మాత ఆశీస్సులతో జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని వివరించారు.

## ఓయూలో గురు సంత్ గురు రవిదాస్ భక్తి ఉద్యమంపై సదస్సు



**సికింద్రాబాద్, అక్టోబర్ 1 (సాక్ష్యం)** ....ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ లో సంత్ గురు రవిదాస్ భక్తి ఉద్యమం పై నిర్వహించిన అవగాహన సదస్సు కు పలువురు వక్తలు హాజరై ప్రసంగించారు .సత్ గురు రవిదాస్ ధార్మిక సంఘటణ ప్రచారక్ ఆకేపోగు ప్రమోద్ మహారాజ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ పిల్లలమర్రి రాములు, అతిథులుగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ, డా. ఆలంఖాన్ ఫలాకి, పారా ఎన్. వరప్రసాద్, నల్లబాబు, బుంగ శివకుమార్,కామ్రేడ్ విజ్జన్న,కొమ్మగళ్ళ వెంకటేష్ మల్కారీ అశోక్ బాబు హాజరై ప్రసంగించారు.


## శివంపేట మండల
# ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

తాజా మాజీ జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా

**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా శివంపేట మండల ప్రజలకు అక్కా చెల్లెళ్లకు అన్నశివంపేట మండల ప్రజలకు అక్కా చెల్లెళ్లకు, అన్నా తమ్ముళ్లకు, శ్రేయోభిలాషులకు, అభిమానులకు, అధికారులకు, అనధికారులకు విజయదశమి పండుగ పర్వదినం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు.



### బర్రెలు బస్టాండ్‌లో ప్రయాణికులు రోడ్డుపైన
## అధికారులు నిర్లక్ష్యానికి నిదర్శనం



**అక్టోబర్ 01 సాక్ష్యం న్యూస్ దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక దంతాలపల్లి మండల కేంద్రంలో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ఆర్టీసీ బస్సు స్టేషన్లోకి బస్సులు రాకుండా రోడ్డుపైన నిలవడంతో బస్ స్టేషన్ లో వేచి ఉండాల్సిన ప్రయాణికులు రోడ్డుపైన ఎర్రటి ఎండలో వేచి ఉంటూ ఏ క్షణం ఏ ప్రమాదం ముంచు కొస్తుదోనని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానికులు. ఇటీవల మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ బస్సు అదుపుతప్పి ఇంటి లోకి దూసుకెల్లడంతో డ్రైవర్ మృతి చెందిన సంఘటన గుర్తు చేస్తున్నారు. వరంగల్,ఖమ్మం,సూర్యాపేట జిల్లాలకు ప్రధాన కూడలిగా ఉన్న దంతాలపల్లి మండల కేంద్రంలో ప్రయాణికులకు ప్రజలకు కష్టాలు తప్పడం లేదు వివరాల్లోకి వెళ్తే తొర్రూర్ నుండి ఖమ్మం వైపు వెళ్లే ప్రయాణికులు బస్సు స్టేషన్ ముందు రోడ్డు పైన వేచి ఉండాల్సిన దుస్థితి అదేవిధంగా ఖమ్మం వైపు నుండి వచ్చి సూర్యాపేటకు వెళ్లాల్సిన ప్రయాణికులు ముఖ్యంగా వృద్ధులు,విద్యార్థులు,మహిళలు సుమారు అర కిలోమీటర్ దూరం నడిచి నిత్యం వాహనాలతో రద్దీగా ఉండే అంబేద్కర్ సెంటర్ వరకు వచ్చి సూర్యాపేట బస్సు ఎక్కాల్సిన పరిస్థితి. సంబంధిత అధికారులు సూర్యాపేట నుండి వచ్చిపోయే బస్సులు సైతం దంతాలపల్లి బస్ స్టేషన్ లోకి వెళ్ళే విధంగా చూడాలని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల పరిసర గ్రామాలప్రజల ప్రయాణం అవసరాలు తీర్చడానికి లక్షల రూపాయల విలువ చేసే భూమిని ఆర్టీసీ బస్ స్టేషన్ కోసం సుమారు రెండు దశాబ్దాల క్రితం తన స్థలాన్ని దానం చేసిన దాత దాతృత్వం అధికారుల నిర్లక్ష్యంతో వృధా అయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి బస్సులు బస్సు స్టేషన్ లో మౌలిక సదుపాయాలు కల్పించి బస్ స్టేషన్ లోకి బస్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులను తీర్చాలని డిమాండ్ చేస్తున్నారు.



## లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డిసిఎంకు ప్రమాదం

### షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం బాటిళ్లు ఎత్తుకెళ్లిన జనం

హైదరాబాద్,అక్టోబర్1(సాక్ష్యం): హైదరాబాద్ రామంతపూర్‌లో లిక్కర్ లోడ్‌తో వెళుతున్న డిసిఎం విద్యుత్ ప్రమాదానికి గురయ్యింది. డ్రైవర్ అప్రమత్తతో ప్రమాద తప్పింది. సకాలంలో మంటలను ఆర్పారు. అయితే కొందరు చెల్లాచెదురుగా పడివున్న బాటిళ్లను ఎత్తుకెళ్లారు. లిక్కర్ లోడ్ డీసీఎంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు అంటుకున్న ఘటన చోటు చేసుకుంది. కరెంట్ వైర్లు కిందికి ఉండటం వల్ల డీసీఎం షార్ట్ సర్క్యూట్ కావడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు మంటలు వ్యాపించడాన్ని గమనించి వెంటనే ఫైర్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందించారు. ఫైర్ ఇంజిన్ సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ఘటనలో మంటల ప్రభావంతో డీసీఎంలో ఉన్న లిక్కర్ బాటిల్స్ కొంతవరకు దెబ్బతిన్నాయి. ఇదిలా ఉంటే.. మంటల వల్ల రోడ్డు మీద కొన్ని మద్యం సీసాలు పడ్డాయి. ఇది చూసిన పబ్లిక్ అందిన కాడికల్లా రోడ్డు మీద పడ్డ సీసాలను సేకరించారు. పలువురు స్థానికులు ఆ సీసాలను ఎత్తుకెళ్లారు. స్థానిక పోలీసులు ఈ ఘటనపై సమాచారాన్ని సేకరిస్తూ మద్య నిల్వ, విద్యుత్ సేఫ్టీ అంశాలను పరిశీలిస్తున్నారు. అంతేకాకుండా షార్ట్ సర్క్యూట్ కారణాలను గుర్తించడానికి ÷ర్ డిపార్ట్‌మెంట్ దర్యాప్తు కొనసాగిస్తోంది.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన

విశాఖపట్టణం,అక్టోబర్1(సాక్ష్యం): ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్ట్రాల్లోన్రూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరించింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది.
అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

## ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు

### మహిషాసురమర్ధిని అలంకారంలో దుర్గమ్మ

విజయవాడ,అక్టోబర్1(సాక్ష్యం): ఇంద్రకీలాద్రిపై దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో ఎనిమిదో రోజైన ఆశ్వీయుజ శుద్ధ నవమి రోజున దుర్గమ్మ మహిషాసురమర్ధినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. దుర్గమ్మను దర్శించుకునేందుకు భక్తులు, భవానీలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. తెల్లవారుజాము నుంచి క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి అష్టభుజాలతో దుష్టుడైన మహిషాసురుడిని సంహరించింది ఈ రూపంలోనే. నవదుర్గల్లో అత్యుగ్రరూపమని పండితులు చెప్పారు. జగన్మాత లేతరంగు దుస్తుల్లో సింహ వాహనాన్ని అధిష్టించి, ఆయుధాలను ధరించి మహాశక్తిగా భక్తులను అనుగ్రహిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆశ్వయుజ శుద్ధనవమి తిథిని మహర్నవమిగా పిలుస్తుంటారు. ఎనిమిది రోజుల యుద్ధం అనంతరం దుర్గమ్మ నవమి రోజున మహిషాసురుడిని సంహకరించి.. లోకాలకు ఆనందాన్ని చేకూర్చింది.అమ్మవారి అవతారాలన్నింటిలోనూ దుష్టశిక్షణ చేసినా మహిషాసురమర్ధిని అత్యంత ఉగ్రంగా ఉంటుంది. దేవతలు చేసిన చిద్యాగకుండం నుంచి వెలుగుముద్దగా ఆవిర్భవించి.. సకల దేవతల అంశలను గ్రహించి, వారిచ్చిన ఆయుధాలతో దున్నపోతు మనస్తత్వం మూర్తీభవించిన మహిషాసుడిని సంహరించింది. సింహవాహనంపై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకుశం, త్రిశూలం తదితర ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదు భక్తుల నమ్మకం. మహిషాసురమర్ధిని అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు బారులు తీరారు.

# 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చాం

**ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నాం**

**ప్రతి నెలా ఓ గ్రామంలో పెన్షన్ల పంపిణీతో పర్యవేక్షణ**

**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం**

**దత్తి గ్రామంలో పెన్షన్లు పంపిణీ సభలో సిఎం చంద్రబాబు**

విజయనగరం,అక్టోబర్1(సాక్ష్యం): ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనదని, ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని ఎపి సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని అన్నారు. బుధవారం విజయనగరం జిల్లా దత్తి గ్రామంలో నిర్వహించిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ప్రజావేదికలో గ్రామస్థులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగించారు. మానవత్వంతో ఆలోచించి పింఛన్ అందిస్తున్నామన్నారు. ప్రతి నెలా ఒక గ్రామానికి వచ్చి నేరుగా పర్యవేక్షిస్తున్నానన్నారు. అందులో భాగంగా ఈ రోజు దత్తి గ్రామానికి వచ్చానన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉన్నాయని, ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో



కేవలం రూ.500 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. వందలో 13 మందికి పింఛను ఇస్తున్నామన్నారు. అందులో 59 శాతం మహిళలకే అందిస్తున్నామన్నారు. ఒక్క పింఛన్‌తో మాత్రమే సరిపెట్టలేదు అనీ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం అని, అన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. ఆడబిడ్డలు కష్టపడకూడదని ?ఆనాడు దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇచ్చామని గుర్తు చేశారు. ఈనాడు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామన్నారు. రాష్ట్రంలో ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని, పథకం ప్రారంభించిన 45 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా 10 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు అని చెప్పారు. డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చింది టిడిపి ప్రభుత్వం అని చెప్పారు. డ్వాక్రా రుణాలు తీసుకున్న ఆడ బిడ్డలు తిరిగి కడుతున్నారని, పెద్ద పెద్ద వాళ్లు తీసుకున్న రుణాలు కట్టలేదు గానీ.. ఆడబిడ్డలు మాత్రం తిరిగి చెల్లిస్తున్నారు అని చంద్రబాబు వివరించారు. ఆదాయాన్ని పెంచడం కోసం కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోందన్నారు.
రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు ఆదాయం పెరగాలి అని చెప్పారు. ఒకప్పుడు రైతును పట్టించుకునే పరిస్థితి లేదు అని అన్నారు. ఆహారపు అలవాట్లు మారాలన్నారు. విజయనగరం జిల్లా పేదరికంలో ఉందని, తగినంత సాగునీరు లేదు? కానీ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఇప్పటికే రైతు భరోసా తో ఒక్కో రైతుకు రూ.6 వేలు వేశామన్నారు. ఇంకా రూ.14 వేలు వేస్తామని ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఏడాదిలోనే మెగా డీఎస్సీ నిర్వహించాం అని చెప్పారు. యువతకు అండగా ఉంటానన్నారు. ఉద్యోగాలు కల్పించే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ 15 నెలల్లో 4,71,574 మందికి ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ఇప్పటికే రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, తద్వారా 9 లక్షల ఉద్యోగాలు వస్తాయని సిఎం చంద్రబాబు వివరించారు.

# వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

**రథోత్సవంలో ఊరేగిన మలయప్పస్వామి**

**నేటితో ముగియనున్న బ్రహ్మోత్సవాలు**

**పుష్కరిణిలో చక్రస్నాన తీర్థం**

**ఏర్పాట్లను పరిశీలించిన ఇవో తదితరులు**

తిరుమల,అక్టోబర్1(సాక్ష్యం): శ్రీవారి బ్రహ్మోత్సవాలు తిరుమలలో వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం మహా రథోత్సవాన్ని నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి తిరుమాడ వీధుల్లో విహరించారు. గోవింద నామస్మరణతో భక్తులు రథాన్ని లాగారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు పారవశ్యంతో.. గోవిందానామస్మరణతో వీధులు మార్మోగాయి. స్వామివారికి కర్పూర హారతులిచ్చి? నైవేద్యాలు సమర్పించారు. అనాది నుంచి రాజులకు రథసంచారం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల మాడ వీధుల్లో శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తున్నాడు. బ్రహ్మోత్సవాల సమయంలో జరిగే ఈ రథోత్సవం ప్రసిద్ధమైంది.
తిరుమాఢ వీధుల్లో రథంపై ఊరేగుతున్న శ్రీనివాసునికి భక్తితో నమస్కరిస్తూ ఓం నమో వేంకటేశాయ నామస్మరణ చేస్తున్నారు భక్తులు. తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజైన బుధవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు ఉభయదేవేరులతో కూడిన శ్రీమలయప్పస్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు.బ్రహ్మోత్సవాలలో ఎనిమిదో రోజున ఉభయ దేవేరులతో మలయప్పస్వామిని మహోన్నత రథంపై అధిష్ఠింపజేసి ఆలయ వీధులలో విహరింపజేశారు. శ్రీవారికి భక్తులు అడుగడుగునా నీరాజనాలు సమర్పించారు. గోవిందనామస్మరణతో ఆలయ మాడవీధులు మారుమోగాయి.అనాదికాలం నుండి



రాజులకు రథసంచారం ప్రసిద్ధం. యుద్ధాలలో కూడా విరివిగా రథసంచారం జరిగినట్లు భారతాది గ్రంథాలు వివరిస్తున్నాయి. శ్రీహరి గరుడధ్వజుడై నాలుగు గుర్రాలతో కూడిన రథంపై విహరిస్తాడు. ఇక ప్రసిద్ధ దేవాలయాలలో ఉత్సవవేళలో దేవుని ఉత్సవమూర్తిని రథంపై ఉంచి ఊరేగించే ఆచారం, ఆగమశాస్త్ర సిద్ధమై బహుళ ప్రచారంలో ఉంది.తిరుమలలో రథోత్సవం అన్నివిధాలా ప్రసిద్ధమైంది. 'రథస్థం కేశవం దృష్ట్వా పునర్జన్మనవిద్యతే ' అన్న ఆర్షవాక్కులు రథోత్సవం మోక్షప్రదాయకమని వివరిస్తున్నాయి. తిరుమాడ వీధులలో రథాన్ని లాగేటప్పుడు ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, అధికారులు అందరూ రథాన్ని ముందుకు లాగారు. రథోత్సవానికి విశిష్టమైన ఆధ్యాత్మికార్థం ఉంది. కఠోపనిషత్తులో ఆత్మకు, శరీరానికీ ఉండే సంబంధాన్ని రథరూపకల్పన తో వివరించడం జరిగింది. ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరనీ, సూక్ష్మశరీరం వేరనీ, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది.

రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. భక్తులు రథాన్ని లాగుతారు, కానీ, అన్నమయ్య సకలజీవులలో అంతర్యామిగా ఉన్న పరమాత్మ తనరథాన్ని తానే లాగుతున్నాడని అనడం సముచితం.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. : శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ఉదయం 6 గంటల నుండి 9 గంటల మధ్య శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవమూర్తులకు, చక్రత్తాళ్వార్‌కు స్నపనతిరుమంజనం, చక్రస్నానం నిర్వహిస్తామని తెలిపారు.చక్రస్నానం రోజున రోజంతా పవిత్ర ఘడియలు ఉంటాయని భక్తులు ఎప్పుడైనా పుష్కరిణిలో పవిత్ర స్నానం ఆచరించవచ్చని ఈవో విజ్ఞప్తి చేశారు. పుష్కరిణి ప్రాంతంలో నిర్దేశిరచిన గేట్ల ద్వారా ప్రవేశించాలని, భక్తులు సంయమనం పాటించి టిటిడికి సహకరించాలన్నారు. టిటిడి సూచించిన నిబంధనల మేరకు



చివరి రోజైన అక్టోబర్ 2వ తేదీ గురువారం జరుగనున్న చక్రస్నానం సందర్భంగా శ్రీవారి పుష్కరిణిలో టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తనిఖీలు నిర్వహించారు. పుష్కరిణి ప్రాంతంలోని నలువైపులా జేఈవో వి. వీరబ్రహ్మం, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, సివిఎస్వో కె.వి.మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, భక్తులు పుష్కరిణిలోకి ప్రవేశించేందుకు, తిరిగి వెలుపలికి వెళ్లేందుకు వీలుగా గేట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. టిటిడి అధికారులు, విజిలెన్స్, పోలీసులు సమిష్టిగా సమన్వయం చేసుకుని భక్తులకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, గ్యాలరీలలోని భక్తులు దశలవారీగా పుష్కరిణిలోకి ప్రవేశించేలని కోరారు. చక్రస్నానం సందర్భంగా 1,000 మంది పోలీసులు, 1300 మంది టిటిడి విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో, ఎన్.డి.ఆర్.ఎఫ్, ÷ర్, తదితర విభాగాల నుండి 140 మందితో పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పుష్కరిణిలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పుష్కరిణిలో ఈతగాళ్లను, బోటును అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. చక్రస్నానాన్ని భక్తులు వీక్షించేందుకు వీలుగా ఆలయ పరిసరాల్లో ఎల్‌ఇడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో టిటిడి సిఈ టి.వి. సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దసరారోజు రావణ దహనం.. ఉత్తరాదిలో ఏటాసందడి

విజయవాడ,అక్టోబర్1(సాక్ష్యం):



దసరా పండుగ హిందువులకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. శ్రీరాముడు రావణుడిని ఓడించిన విజయాన్ని, అలాగే దుర్గాదేవి మహిషాసురుడిని సంహరించిన విజయాన్ని గుర్తుచేస్తుంది. దసరా రోజున రావణ దహనం చేయడం, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం వంటి సంప్రదాయాలు ఉంటాయి. ఇకపోతే ప్రతి సంవత్సరం దసరా వచ్చినప్పుడు, దేశవ్యాప్తంగా రావణుడి దిష్టిబొమ్మలను దహనం చేస్తారు. ముఖ్యంగా ఉత్తరాదిలో ఢిల్లీ సహా అనేకరాష్ట్రాల్లో రావణదహనం చేస్తారు. మత విశ్వాసాల ప్రకారం, రావణుడికి పది తలలు బ్రహ్మ ఇచ్చిన వరంగా వచ్చాయి. అతను బ్రహ్మను ప్రసన్నం చేసుకోవడానికి తీవ్రమైన తపస్సు చేసి, తనను తాను పదిసార్లు శిరచ్ఛేదం చేసుకున్నప్పుడు, అతని అంకితభావానికి మెచ్చిన బ్రహ్మ అతని అపారమైన జ్ఞానం, శక్తికి చిహ్నంగా పది తలల వరం ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి. అయితే, రావణాసురుడి పది తలలు అతని 10 ముఖ్య లక్షణాలను కూడా సూచిస్తాయి. రావణుడికి ఎంత జ్ఞానం ఉన్నా.. సకల సంపదలు కలిగి ఉన్నా.. మితిమీరిన కోరికల వల్ల అతడు ఏదీ అనుభవించలేకపోయాడు. రావణుడు తన జ్ఞానం, శక్తి పట్ల గర్వపడ్డాడు, చివరికి అది అతని పతనానికి దారితీసింది.రావణుడిని దహించే సంప్రదాయం, దుష్టత్వాన్ని శిక్షించి, ధర్మాన్ని నిలబెట్టడానికి జరుగుతుంది. రావణుడు రాముడి భార్య అయిన సీతను అపహరించి, తన సొంత రాజ్యమైన లంకలో బంధించాడు. సీతను విడిపించుకోవడానికి, రావణుడిని ఓడించి, ధర్మాన్ని స్థాపించడానికి రాముడు రావణుడితో యుద్ధం చేసి అతన్ని సంహరించాడు.



# శ్రీలంకపై భారత్ సూపర్ విక్టరీ

2025 మహిళల వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లో భారత్ శుభారంభం చేసిం. శ్రీలంకతో జరిగిన తొలి మ్యాచ్‌లోనే భారత్ ఘన విజయం సాధించిం. గువాహటి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకపై టీమ్‌ఇండియా 59 పరుగుల తేడాతో నెగ్గిం. డక్ వర్త్ లూయిస్ ప్రకారం 47 ఓవర్లలో 271 పరుగుల ఛేదనలో దిగిన లంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయ్యిం. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3, స్నేహ్ రానా, శ్రీ చరణి చెరో 2, క్రాంతి గౌడ్, ప్రతీకా రావల్, అమన్‌జోత్ కౌర్ తలో 1 వికెట్ పడగొట్టారు. వర్షం కారణంగా మ్యాచ్‌ను ఇరుజట్లకు 47 ఓవర్లకు కుంచారు. భారత్ 269–8 పరుగులు చేసిం. ఇక డక్‌వర్త్ లూయిస్ ప్రకారం శ్రీలంక టార్గెట్‌ను 271గా నిర్ణయించారు. ఈ ఛేదనలో లంక 30 పరుగులకు తొలి వికెట్ కోల్పోయిం. ఓపెనర్ హాసిని పెరీర (14 పరుగులు)ను క్రాంతి గౌడ్ క్లీన్ బౌల్డ్ చేసిం. ఆ తర్వాత వన్ డౌన్‌లో వచ్చిన సమరవిక్రమ (29 పరుగులు)తో కెప్టెన్ అటపట్టు (43 పరుగులు) మంచి భాగస్వామ్యం నిర్మించిం. రెండో వికెట్ కు ఈ ఇద్దరూ 52 పరుగులు జోడించారు. ఈ జోడీని జట్టు స్కోర్ 82 వద్ద దీప్తి శర్మ విడగొట్టిం. అటపట్టు 43 పరుగులకు ఔట్ అయ్యిం. ఆ తర్వాత లంక వికెట్లు త్వరత్వరగా కూలాయి. సమరవిక్రమ (29), వింశీ గుణరత్నే (11), కవిశ దిల్హారీ (15), అనుష్క సంజీవని (6) స్వల్ప స్కోర్లకే ఔట్ అయ్యారు. దీంతో 140 రన్స్‌కు లంక 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిం. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 47 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 269 పరుగులు చేసిం. అమన్ జోత్ కౌర్ (57 పరుగులు), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (53 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. చివర్లో స్నేహ్ రానా (28 పరుగులు, 15 బంతుల్లో) రఫ్ఫాడించిం. వీళ్లతోపాటు ప్రతీకా రావల్ (37 పరుగులు), హర్లీన్ డియోల్ (48 పరుగులు), హర్మన్ ప్రీత్ కౌర్ (21 పరుగులు) ఆకట్టుకున్నారు. లంక బౌలర్లలో ఇనోకా రనవీర 4 వికెట్లు దక్కించుకుంది. ఉదేశిక ప్రబోధిని 2, కులసూరియా, చమరి ఆటపట్టు తలో 1 వికెట్ పడగొట్టారు.

## భారత్‌కు క్షమాపణలు చెప్పిన పీసీబీ చీఫ్

పాకిస్తాన్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహ్సిన్ నఖ్వీ భారత్‌కు క్షమాపణలు చెప్పారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ ఇకపై కొత్తగా మొదలుపెట్టాలని అన్నారు. నఖ్వీ ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ తర్వాత ట్రోఫీని తనతో తీసుకెళ్లారు. ఈ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌ను ఓడించిం. నఖ్వీ ఇంతకాలం మొండిగా ఉన్నారు, కానీ ఇప్పుడు దిగివచ్చారు. ట్రోఫీని తిరిగి ఇవ్వడంపై కూడా



స్పంంచారు. నఖ్వీ మాట్లాడుతూ.. ఏసీసీ సమావేశంలో, "ఏం జరిగిందో జరగకూడదు, కానీ ఇప్పుడు మనం కొత్తగా ప్రారంభించాలి. సూర్యకుమార్ యాదవ్ స్వయంగా వచ్చి ట్రోఫీని తీసుకెళ్లవచ్చు." దుబాయ్‌లో మంగళవారం (సెప్టెంబర్ 30)న ఏసీసీ సమావేశం జరిగిం. ఇందులో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అంశాన్ని లేవనెత్తిం. ఆ తర్వాత నఖ్వీ క్షమాపణలు చెప్పారు. ఫైనల్‌లో పాకిస్థాన్ ఓడిపోయిన తర్వాత నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నిరాకరించారు. నఖ్వీ చాలాసేపు ఎదురుచూశారు, కానీ టీమ్ ఇండియా ఆటగాళ్లు అంగీకరించలేదు. ఆ తర్వాత నఖ్వీ ట్రోఫీ, మెడల్ రెండింటినీ తీసుకుని వెళ్లిపోయారు. పాకిస్థాన్ నుంచి కూడా నఖ్వీకి కష్టాలు పెరుగుతున్నాయి. మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది నఖ్వీని వ్యతిరేకిస్తూ.. ఆయన ఒక పదవికి రాజీనామా చేయాలని అన్నారు. నఖ్వీ పీసీబీ చీఫ్‌గా ఉ ండటంతోపాటు పాకిస్తాన్ హోంమంత్రిగా కూడా ఉన్నారు. అఫ్రిది టెలికాం ఆసియా స్పోర్ట్‌తో మాట్లాడుతూ.. నఖ్వీ ఒక పదవికి రాజీనామా చేయాలి. ప్రస్తుతం పాకిస్థాన్ క్రికెట్‌పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉం. మాజీ క్రికెటర్ కీర్తి ఆజాద్ మాట్లాడుతూ.. క్షమాపణలు చెబుతున్నారా లేదా అనే వేరే విషయం. ట్రోఫీ అతని వ్యక్తిగత ఆస్తి కాదు, అతను ఎలా తీసుకెళ్లారు. ఔట్ అయితే బ్యాట్, బాల్ తీసుకుని వెళ్లినట్లుగా ఉంది ఇది.



# నేపాల్ బౌలర్ల ధాటికి కుప్పకూలిన వెస్టిండీస్

### కేవలం 83 పరుగులకే ఆలౌట్..

నేపాల్ నిర్ణీత ఓవర్లలో 173 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఆరంభంలో అకీల్ హొసేన్, కైల్ మేయర్స్ దెబ్బకు తడబడినప్పటికీ, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా చెరో హాఫ్ సెంచరీ సాధించి జట్టును ఆదుకున్నారు. అనంతరం 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్, నేపాల్ బౌలర్ల ధాటికి చేతులెత్తేసింది. కేవలం 83 పరుగులకే ఆలౌట్ అయి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. నేపాల్ బౌలర్ మహమ్మద్ ఆదిల్ ఆలం నాలుగు వికెట్లతో విండీస్ పతనాన్ని శాసించాడు. ఇది టీ20 క్రికెట్‌లో ఒక అసోసియేట్ జట్టు చేతిలో పూర్తిస్థాయి సభ్యత్వ జట్టు నమోదు చేసిన అత్యల్ప స్కోరు కావడం గమనార్హం. గతంలో 2014లో నెదర్లాండ్స్‌పై ఇంగ్లండ్ 88 పరుగులకు ఆలౌట్ అయిన రికార్డును ఇది బద్దలు కొట్టింది. మ్యాచ్ అనంతరం నేపాల్ ఆటగాడు ఆసిఫ్ షేక్ మాట్లాడుతూ, "ఈ పిచ్‌పై 160 పరుగులు మంచి స్కోరని భావించాం. నెమ్మదిగా ఆడి భాగస్వామ్యం నిర్మించాలనుకున్నాం, అదే చేశాం. మా దేశంలో క్రికెట్ ఒక పండుగలాంటిది. మాకు మద్దతు ఇచ్చే అభిమానులకు కృతజ్ఞతలు. సిరీస్‌ను 3–0తో గెలవాలని అనుకుంటున్నాం" అని తెలిపాడు. విండీస్ కెప్టెన్ అకీల్ హొసేన్ మాట్లాడుతూ, నేపాల్ విజయాన్ని ప్రశంసించాడు. నేపాల్‌పై సులువుగా గెలుస్తామని అందరూ అనుకున్నారని, కానీ వారు బ్యాటింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో అద్భుతంగా రాణించారన్నారు. ఈ గెలుపునకు వారు పూర్తిగా అర్హులని వ్యాఖ్యానించారు. ఈ చారిత్రక విజయం టీ20 క్రికెట్‌లో వర్ధమాన జట్లు కూడా సత్తా చాటగలవని మరోసారి నిరూపించింది.

# టీ20 ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ ఆల్‌టైమ్ హైయ్యేస్ట్ రేటింగ్స్

టీమ్‌ఇండియా యంగ్ బ్యాటర్ అభిషేక్ శర్మ సరికొత్త చరిత్ర సృష్టించాడు. తాజాగా ఐసీసీ ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం



టాప్ ర్యాంక్‌లో కొనసాగుతున్న అభిషేక్ తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అంతేకాకుండా తాజా ర్యాంకింగ్స్‌లో ఈ ఫార్మాట్‌లో 931 రేటింగ్ పాయింట్లు సాధించి అరుదైన రికార్డ్ కొట్టాడు. అయితే టీ20 చరిత్రలో ఏ బ్యాటర్ కూడా ఈ రేటింగ్ సాధించలేదు. దీంతో టీ20ల్లో అరంగేట్రం చేసిన ఏడాలోనే అభిషేక్ వరల్డ్ రికార్డ్ కొట్టాడు. కాగా, భారత్ నుంచి టీ20 ర్యాంకింగ్స్‌లో 900ం రేటింగ్స్ సాధించిన మూడో బ్యాటర్ అభిషేక్. అయితే అందరికంటే 931 రేటింగ్స్ సాధించగా, గతంలో సూర్య 912 రేటింగ్స్, విరాట్ కోహ్లీ 909 రేటింగ్స్ సాధించారు. ఇక తాజా ర్యాంకింగ్స్ విషయానికొస్తే ఆసియా కప్‌లో నిలకడగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రీలంక బ్యాటర్ నిస్సంక రెండు స్థానాలు మెరుగుపర్చుకొని ఐదో ప్లేస్‌కు చేరుకున్నాడు. బౌలింగ్ విషయానికొస్తే, టీమ్‌ఇండియా స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి (803 రేటింగ్స్) టాప్ ప్లేస్‌లోనే కొనసాగుతున్నాడు. ఇదే టోర్నమెంట్‌లో 17 వికెట్లతో టాప్‌లో నిలిచిన కుల్దీప్ యాదవ్ ఏకంగా తొమ్మి స్థానాలు ఎగబాకాడు. 648 రేటింగ్స్‌తో 12వ స్థానం దక్కించుకున్నాడు. పాకిస్థాన్ పేసర్ షహీన్ షా అఫ్రిదీ 12 ప్లేస్‌లు మెరుగుపర్చుకున్నాడు. ప్రస్తుతం 635 రేటింగ్స్‌తో 13వ స్థానంలో కొనసాగుతున్నాడు. కాగా రీసెంట్ గా ముగిసిన ఆసియా కప్‌లో అభిషేక్ నిలకడగా రాణించాడు. టీమ్‌ఇండియా విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. 7 మ్యాచ్‌ల్లో 200.00 స్ట్రైక్ రేట్‌తో 317 పరుగులు బాదాడు. ఇందులో 19 సిక్స్‌లు, 32 ఫోర్లు ఉ న్నాయి. రెండుసార్లు హాఫ్ సెంచరీ సాధించి టోర్నీలో అత్యధిక పరుగులు బాదిన ప్లేయర్‌గా రికార్డు కొట్టాడు. దీంతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా ఎంపికయ్యాడు. అటు తిలక్ వర్మ కూడా అద్భుతంగా రాణించాడు. 71 యావరేజ్‌తో 6 ఇన్నింగ్స్‌ల్లో 213 పరుగులు బాదాడు. ఫైనల్‌లో తిలక్ ఆడిన 69 పరుగులు ఇన్నింగ్స్ టోర్నీలోనే హైలైట్. ఈ ఇన్నింగ్స్‌తో భారత్‌ను విజేతగా నిలిపాడు.

## క్రీడల్లోకి రాజకీయాలను తేవొద్దు

### మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ

తాజాగా ముగిసిన ఆసియకప్ ఎన్నడూ లేని విధంగా వివాదస్పదంగా జరిగిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా, ఇండియా, పాకిస్తాన్ ప్లేయర్ల ప్రవర్తనతో ఈ సారి ట్రోఫీ హాట్ హాట్ గా నడిచిం. పెహల్గాం దాడికి నిరసనగా భారత క్రికెటర్లు.. పాక్



క్రికెటర్లతో హ్యాండ్ షేక్ చేసేందుకు నిరాకరించారు. రెండు లీగ్ మ్యాచ్ లతోపాటు, ఫైనల్ ముగిశాక కూడా వారు ఈ విధంగానే ప్రవర్తించారు. అలాగే పాక్ క్రికెటర్లు కూడా మైదానంలో లేకిగా ప్రవర్తించారు. బ్యాటర్ సాహిబ్జాదా ఫర్హాన్ తుపాకితో కాల్చుతున్నట్లుగా సంబరాలు చేసుకోగా, బౌలర్ హరీస్ రవూఫ్ ఫైటర్ జెట్లు నేలకూలినట్లుగా గెశ్చర్ వేసి, ఐసీసీతో మొట్టికాయలు వేసుకున్నారు. ఈక్రమంలో టోర్నీలో దాయాదుల మధ్య జరిగిన మూడు మ్యాచ్ లు హాట్ గా నడిచాయి. ఆదివారం ఉత్కంఠభరితంగా జరిగిన మ్యాచ్ లో పాక్ పై 5 వికెట్లతో భారత్ ఘన విజయం సాధించి, రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి కప్పును సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. ఓవరాల్ గా ఈ టోర్నీలో మూడుసార్లు పాక్ ను ఇండియా చిత్తు చేసిం. తాజాగా ఇండియా, పాక్ ఆటగాళ్ల తీరుపై 1983 వన్డే ప్రపంచకప్ విన్నింగ్ జట్టులో సభ్యుడు, మాజీ వికెట్ కీపర్ సయ్యద్ కిర్మాణీ వ్యాఖ్యానించాడు. క్రీడల్లో రాజకీయాలు చేయకూడదని కిర్మాణీ ఘాటుగా విమర్శించాడు. తాము ఆడిన కాలంలో ఆటను, రాజకీయాలను వేర్వేరుగా చూసేవాళ్లమని, ఇండియా నుంచి పాక్ కు, పాక్ నుంచి ఇండియాకు ఆటగాళ్లు వచ్చి మ్యాచ్ లు ఆడేవారని, అయితే ప్రస్తుత తరుణంలో అలాంటి పరిస్థితి కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక ఆసియాకప్ లో ఇరుదేశాల క్రికెటర్లు .. రాజకీయాలను ఆటల్లోకి తీసుకొచ్చారని ఆక్షేపించాడు. ఆసియాకప్ లో ఆటగాళ్ల ప్రవర్తన చూసి చాలా

# ప్రాక్టీస్ సెషన్‌కు పలువురు ఆటగాళ్లు దూరం

ఆసియా కప్ 2025 టోర్నీలో విజేతగా నిలిచిన టీమిండియా నాలుగు రోజుల వ్యవధిలోనే వెస్టిండీస్‌తో రెండు టెస్టుల



సిరీస్‌కు సిద్ధమైంది. గురువారం(అక్టోబర్ 2) నుంచి అహ్మదాబాద్ వేదికగా వెస్టిండీస్‌తో ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌లో బరిలోకి దిగనుంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం అహ్మదాబాద్ చేరిన భారత జట్టు ప్రాక్టీస్ కూడా ప్రారంభించింది. ఈ ఇంటెన్స్ ప్రాక్టీస్ సెషన్‌కు టీమిండియా స్టార్ ఆటగాళ్లు అయిన జస్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ దూరంగా ఉన్నారు. ఆసియా కప్ 2025 ఫైనల్ ఆడిన ఈ ముగ్గురు ఆటగాళ్లు.. అలసటను తొలగించుకునేందుకు ఈ ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొనలేదని తెలుస్తోంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో పాటు ఇతర ఆటగాళ్లంతా ట్రైనింగ్ సెషన్‌లో పాల్గొన్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ప్రాక్టీస్ సెషన్‌ను పర్యవేక్షించాడు. మూడు గంటల పాటు సాగిన ఈ ప్రాక్టీస్ సెషన్ లైట్ వార్మప్‌తో మొదలైంది. ఆ తర్వాత ఫీల్డింగ్ ప్రాక్టీస్‌తో పాటు నెట్స్‌లో ఆటగాళ్లు బ్యాటింగ్, బౌలింగ్ సాధన చేశారు. యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ నెట్స్‌లో స్పిన్నర్లతో పాటు ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొన్నారు. మిడిలార్డర్ బ్యాటర్లు సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ భారీ షాట్లు సాధన చేశారు. గిల్.. పేస్ బౌలింగ్‌ను ఎదుర్కొన్నాడు. మహమ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ సుదీర్ఘ స్పెల్స్ బౌలింగ్ చేశారు. ఈ ఇద్దరూ ఆటగాళ్లు భారత్–ఏ తరఫున.. ఆస్ట్రేలియా–ఏతో టెస్ట్ సిరీస్ ఆడారు. బౌలింగ్ రిథమ్‌ను అందుకునేందుకు శ్రమించారు. గంభీర్.. ఈ మ్యాచ్‌కు సంబంధించిన పిచ్‌ను పలుమార్లు పరిశీలించాడు. పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు టీమ్ కాంబినేషన్‌ను ఎంపిక చేయడంపై గంభీర్ ఫోకస్ పెట్టాడు. ఆస్ట్రేలియా–ఏతో శతకం సాధించిన దేవదత్ పడిక్కల్‌ను తుది జట్టులోకి తీసుకునే ఛాన్స్ ఉంది. నితీష్ కుమార్ రెడ్డితో జట్టుకు బ్యాటింగ్‌తో పాటు అదనపు పేస్ ఆప్షన్ లభించనుంది. మరోవైపు వెస్టిండీస్ జట్టు వర్షం కారణంగా ఇండోర్ నెట్స్‌కే పరిమితమైంది. అరగంట మాత్రమే సాధన చేసింది. ఈ మ్యాచ్ పిచ్ కండిషన్స్ స్పిన్‌కు అనుకూలంగా ఉండనున్నాయి. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌తో పాటు జడేజా కీలకం కానున్నాడు.

## వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్ల హవా

వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత అథ్లెట్లు దుమ్మురేపారు. ఒకే రోజు రెండు స్వర్ణాలతో పాటు నాలుగు మెడల్స్‌ను గెలుచుకున్నారు. మంగళవారం జావెలిన్ త్రోలో రెండు బంగారు పతకాలు, ఒక రజతం రాగా.. డిస్కస్ త్రోలో యోగేశ్ కతూనియా రజతం సాధించాడు. పురుషుల ఎఫ్ 64 కేటగిరిలో సుమిత్ అంటిల్ జావెలిన్‌ను 71.37 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ క్రమంలో తానే సృష్టించిన ఛాంపియన్‌షిప్ రికార్డ్(2023లో 70.83 మీటర్లు)ను తుడిచిపెట్టాడు. ఈ టోర్నీలో పసిడి హ్యాట్రిక్ కూడా కొట్టాడు. 2023, 24 పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ అతను స్వర్ణం సాధించాడు. సుమిత్ అంటిల్ ముందుగా రెజ్లర్ కావాలనుకున్నాడు. కానీ 17 ఏళ్ల



వయసులో రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. అతను నడుపుతున్న బైక్.. ట్రక్‌ను ఢీకొనడంతో ఎడమ కాలిని తీసేయాల్సి వచ్చింది. దాంతో రెజ్లర్ కావాలనే కల చెదిరింది. కానీ క్రీడలపై ఉన్న మక్కువ పోలేదు. 2017లో పారా అథ్లెట్‌గా కెరీర్ ప్రారంభించాడు. జావెలిన్ త్రోలో పట్టు సాధించి ఈ క్రీడల్లో దూసుకెళు తున్నాడు. పురుషుల ఎఫ్ 44 జావెలిన్ త్రోలో సందీప్ సంజయ్ సర్గార్ స్వర్ణం.. సందీప్ సిల్వర్ మెడల్‌తో మెరిసారు. సంజయ్ 62.82 మీటర్ల త్రో వేయగా.. సందీప్ 62.67 మీటర్లు జావెలిన్ విసిరాడు. ఎడినిల్‌సన్(బ్రెజిల్) బ్రాంజ్ మెడల్ దక్కించుకున్నాడు. మహారాష్ట్రకు చెందిన సందీప్ సంజయ్ నేపథ్యం భిన్నమైనది. నాలుగేళ్ల వయసులోనే ఒక ప్రమాదంలో అతడి కాలికి తీవ్ర గాయమైంది. ఆటపై ఆసక్తితో అతను పారా జావెలిన్‌వైపు అడుగేసాడు. ఆర్థికంగా అవరోధాలు ఎదురైనా.. సాధన మానలేదు. ఒకవైపు పుణెలో డెలివరీ బాయ్‌గా పని చేస్తూనే శిక్షణ సాగించిన అతడు.. తొందరగానే ఆటపై పట్టు సంపాదించాడు. అంతర్జాతీయ స్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. 2022లో ప్రపంచ పారా గ్రాండ్‌ప్రిలో పసిడి నెగ్గాడు. 2024 షార్జాలో జరిగిన ప్రపంచ పారా గ్రాండ్ ప్రిలోనూ స్వర్ణంతో మెరిశాడు. ఇప్పుడు ప్రపంచ అథ్లెటిక్స్‌లో తొలిసారి బరిలో దిగి పసిడితో సత్తా చాటాడు.






















# బాసరలో ఘనంగా శరన్నవరాత్రి


## వేడుకగా అక్షరాభ్యాసాలు

నిర్మల్,అక్టోబర్1(సాక్ష్యం): ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు వైభవంగా సాగుతున్నాయి. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. ఏటా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకంతో సోమవారం భారీగా తరలివచ్చారు. ఆరోజు అక్షరాభ్యాసాలు కూడా పెద్ద ఎత్తున చేపట్టారు.

# డిసెంబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

## కేంద్ర ప్రభుత్వ వర్గాల వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్1(సాక్ష్యం): రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5–6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్–రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని



జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండుసార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు. అక్టోబర్‌లో బ్రిక్స్ సదస్సు సందర్భంగా కజాన్‌లో మరోసారి వీరిద్దరూ సమావేశమయ్యారు. ఇటీవల చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో పుతిన్–మోదీలు భేటీ అయి పలు అంశాలపై చర్చించారు.





































Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756